తెలుగుదేశం పార్టీ

మీ భవిష్యత్తు నా బాధ్యత

ఆంధ్రప్రదేశ్ మేనిఫెస్టో-2019

/TDP.Official /NCBN

మీ భవిష్యత్తు నా బాధ్యత

సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు
తెలుగు దేశం
సైకిల్ గుర్తుకే

విషయసూచిక

జాతీయ అధ్యక్షులవారి సందేశం	05
వ్యవసాయం – అనుబంధ రంగాలు	10
నీటిపారుదల రంగం	18
మహిళా సాధికారత – బాలబాలికల భవిష్యత్తు	22
పేదరికంపై గెలుపు	26
ఆర్థిక సమానత్వం కోసం తెలుగుదేశం కృషి	30
గ్రామీణాభివృద్ధి – మౌలిక సదుపాయాలు	40
పట్టణాభివృద్ధి – నాణ్యమైన నగరజీవనం	42
గృహనిర్మాణం	44
పరిశ్రమల స్థాపన – ఉపాధి కల్పన	45
ఐటీ రంగం	50
పర్యాటక రంగం	52
యువజన ప్రణాళిక	53
విద్యుత్‌రంగం – నవ్యాంధ్రలో విద్యుత్ వెలుగులు	58
విద్యారంగం	60
వైద్య రంగం – అందరికీ ఆరోగ్యం	63
సుపరిపాలన, సాంకేతిక పరిజ్ఞానం	66
ఉద్యోగుల సంక్షేమం	70
శాంతిభద్రతలు	73

పేదరికం లేని సమాజం, ఆరోగ్య, ఆనంద ఆంధ్రప్రదేశ్ నా లక్ష్యం



మీ భవిష్యత్తు నా బాధ్యత

2014 ఎన్నికల ముందు హేతుబద్ధత లేకుండా అశాస్త్రీయంగా, హడావుడిగా, ఏకపక్షంగా జరిగిన రాష్ట్ర విభజన వల్ల సీమాంధ్ర ప్రజలకు తీరని అన్యాయం జరిగింది. మనం కోరుకోని రాష్ట్ర విభజనను మనపై బలవంతంగా రుద్దారు. రాజధాని నగరం ప్రకటించకుండా, పరిపాలనా భవనాలు లేకుండా ఉమ్మడి రాష్ట్రాన్ని విభజించి 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తీరని నష్టం చేశారు. విభజన సంక్షోభాన్ని కూడా ఒక అవకాశంగా మలచుకొని మన యుక్తిని, శక్తిని జోడించి నూతన రాష్ట్రాన్ని పునాదులతో సహా నిర్మించే దశ, దిశ కలిగిన మేనిఫెస్టోను 2014 ఎన్నికలలో మీ ముందుంచాం. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపునకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు విజ్ఞతతో స్పందించారు. తెలుగుదేశం పార్టీకి వున్న అపార పరిపాలనాదక్షతను, విశ్వసనీయతను, జాతీయ, అంతర్జాతీయ పలుకుబడిని గుర్తించి తెలుగుదేశం మాత్రమే రాష్ట్రాన్ని పునాదుల నుంచి నిర్మించగలదనే నమ్మకంతో 2014 మే 7వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అఖండ విజయం సమకూర్చారు.

మేనిఫెస్టో తొలి విజయం - ప్రమాణ స్వీకారం రోజే 5 సంతకాలు

ముంపు మండలాల విలీనం

ఎన్నికల్లో గెలిచిన వెంటనే మా ప్రభుత్వం నూతన రాష్ట్రాభివృద్ధికి చిత్తశుద్ధితో శాయశక్తులా ప్రయత్నాలు వెంటనే ప్రారంభించింది. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం నిర్మాణానికి అవసరమైన ఖమ్మం జిల్లాలోని 7 ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్‌కు బదలాయించే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చింది. పార్లమెంటు తొలి సమావేశం జరిగే లోపుగానే ఆర్డినెన్స్ ద్వారా 7 ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బదలాయించుకోగలగడం మా ప్రభుత్వం తొలి విజయం. నూతన రాష్ట్రం ఆవిర్భావ ప్రకటన 2014 జూన్ 2న జరిగినప్పటికీ ఇది సాధించడం కోసం మంత్రివర్గ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని జూన్ 8వ తేదీకి వాయిదా వేసుకున్నాం. నూతన రాష్ట్ర మంత్రివర్గం ప్రమాణస్వీకారం జరిగిన రోజే అదే వేదికపై మేనిఫెస్టోలో ప్రధానమైన 5 అంశాల అమలుకు సంతకాలు చేశాం.

మొదటి సంతకం : రైతు రుణ మాఫీ విధివిధానాల సిఫారసుకు కోటయ్య కమిటీ ఏర్పాటు.

రెండో సంతకం : వృద్ధులు, వితంతువుల నెలవారీ పింఛన్ రూ. 1,000కి (5 రెట్లు పెంపు), వికలాంగుల పింఛన్ రూ. 1,500 (3 రెట్లు) కు పెంపు. 2014 అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి నుంచే అమలు.

మూడో సంతకం : ప్రతి గ్రామానికీ మంచి నీరు అందించే "ఎన్టీఆర్ సుజల స్రవంతి" పథకం అమలు. రూ.2కే 20 లీటర్ల మినరల్ వాటర్ సరఫరా.

నాలుగో సంతకం : రాష్ట్రంలో బెల్ట్ షాపులు రద్దు.

అయిదో సంతకం : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 58 ఏళ్ల నుంచి 60 ఏళ్లకు పెంపు. మేనిఫెస్టోలో మిగతా హామీలన్నీ ప్రణాళికాబద్ధంగా 5 ఏళ్లలో పూర్తిగా అమలు చేశాం. మేనిఫెస్టోలో చెప్పని అనేక అంశాలు కూడా నెరవేర్చాం.

నవ్యాంధ్రప్రదేశ్‌కు "దశ-దిశ"

కొత్త రాష్ట్రం అభివృద్ధికి ఒక వినూత్నమైన అభివృద్ధి ప్రణాళికను, ఆచరణ విధానాన్ని ఎంచుకుని ఆ దిశగా తొలి అడుగులు వేశాం. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం 7 మిషన్లు, 5 గ్రిడ్లు, 5 క్యాంపెయిన్లతో సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ సాధించే దిశగా కార్యక్రమాలను అమలు చేశాం. ప్రాధాన్యతా రంగాలను ఎంచుకుని ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థల భాగస్వామ్యంతో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. ఫలితంగా గత 5 సంవత్సరాలుగా దేశంలో అత్యధిక సగటు వృద్ధి రేటు (10.82%)ను సాధించిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ గుర్తింపు సాధించింది. తలసరి ఆదాయం రూ.89,214 నుండి రూ.1.42 లక్షలకు పెంచగలిగాం. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు 'సమాజ వికాసం', 'కుటుంబ వికాసం', 'గ్రామ వికాసం' కార్యక్రమాలు చేపట్టాం. ఆయా అంశాలలో సంతృప్త విధానం అవలంబించి సమ్మిళిత అభివృద్ధి మార్గాలను ఎంచుకున్నాం. సామాజిక అవసరాలు, కుటుంబ అవసరాలు ప్రణాళికాబద్ధంగా నెరవేర్చాం. ఇటీవల జరిగిన 6వ 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమంలో లభించిన విశేష స్పందన మా ప్రభుత్వం పట్ల ప్రజల్లో సంతృప్తిని వెల్లడించింది. అందువల్లనే విజ్ఞప్తులు బాగా తగ్గాయి. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు "అన్న ఎన్‌టిఆర్" పేర్కొన్న 'సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లు' నినాదమే స్ఫూర్తిగా తీసుకొని పనిచేశాం. "పేదరికంపై గెలుపు" సాధించేందుకు వినూత్న పథకాలను ప్రవేశపెట్టి మంచి ఫలితాలు సాధించాం.

పునాదుల నుంచి రాష్ట్ర పునర్నిర్మాణం

ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇచ్చిన బాధ్యతను గుర్తెరిగి శ్రమనే నమ్మి, పూర్వ పరిచయాలను, గత అనుభవాన్ని వినియోగించి రాష్ట్ర పునర్నిర్మాణానికి తెలుగుదేశంపార్టీ పూనుకుంది. రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్‌తో ప్రారంభమైనప్పటికీ, కేంద్ర ప్రభుత్వ సహాయం అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ నిధుల సేకరణలో వినూత్న విధానాలు అవలంభించి రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులను సమీకరించుకోగలిగాం. అభివృద్ధి, సంక్షేమానికి అవసరమైన నిధులు అందుబాటులోకి తీసుకురాగలిగాం.

అద్భుత నగరంగా రాజధాని "అమరావతి"

మన రాజధాని "అమరావతి" నగర నిర్మాణంలో మన పెట్టుబడి మన వినూత్న ఆలోచనలే... అమరావతి నగర అభివృద్ధిలో రైతులను భాగస్వాములుగా చేశాం. తరతరాలుగా అనుభవిస్తున్న తమ భూములను స్వచ్ఛందంగా ప్రభుత్వానికి స్వాధీనపరచిన రైతు సోదరులకు నా ధన్యవాదాలు. 34 వేల ఎకరాల భూమిని ల్యాండ్‌పూలింగ్ విధానంలో సమీకరించడం ప్రపంచంలోనే ఒక అద్భుత ప్రక్రియ. మనకున్న విశ్వసనీయతతో సింగపూర్ ప్రభుత్వమే అమరావతి నగర ప్రణాళికను ఉచితంగా అందించింది. ప్రపంచంలో 5 అత్యుత్తమ నగరాలలో ఒకటిగా ఉండేలా మేటి నగరంగా అమరావతి రూపుదిద్దుకుంటోంది. నిధుల సేకరణలో భాగంగా సీఆర్‌డీఏ జారీ చేసిన అమరావతి బాండ్స్‌ను ప్రారంభించిన అరగంటలోపే ఎన్నో రెట్లు లభించడం మన ప్రభుత్వంపై గల విశ్వాసానికి ప్రతీక. సీఆర్‌డీఏ చేపట్టిన "హ్యాపీనెస్ట్" వేలంలో 1,200 అపార్ట్‌మెంట్లు కేవలం అరగంటలోపే కొనుగోలు చేయడం మనపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న పౌరుల విశ్వాసం.

చేతిలో చిల్లిగవ్వ లేని పరిస్థితుల్లో రూ.50 వేల కోట్లతో రోడ్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులు రాజధానిలో శరవేగంతో జరగడం దేశ ప్రజలకే సంభ్రమాశ్చర్యం. అసాధ్యం అనుకున్న అమరావతి నగర నిర్మాణాన్ని ఇంత తక్కువ సమయంలో ఇంత వేగంగా సుసాధ్యం చేయడం తెలుగుదేశం ప్రభుత్వ సమర్థ నాయకత్వానికి నిదర్శనం. 'మన గడ్డపై మన పాలన' కొనసాగించాలన్న దృఢ నిశ్చయంతో కేవలం 6 నెలల్లో మనం నిర్మించుకున్న ఇంటెరిమ్ గవర్నమెంట్ కాంప్లెక్స్ మన సంకల్ప సిద్ధికి తార్కాణం.

పోలవరం నిర్మాణం-అనితర సాధ్యం

పోలవరం ప్రాజెక్టు నిర్మాణం నవ్యాంధ్ర ప్రగతి చరిత్రలో మరో మైలురాయి. దశాబ్దాల కలగా మిగిలిన పోలవరం నిర్మాణం తెలుగుజాతి ప్రగతికి జీవనాడి. అరకొరగా ప్రారంభించి అస్తవ్యస్తంగా వదిలేసిన పోలవరం నిర్మాణాన్ని పూర్తి చేసుకునే సువర్ణావకాశం తెలుగుదేశం ప్రభుత్వానికి లభించింది. 13 జిల్లాల సమగ్రాభివృద్ధికి దోహదపడే పోలవరం ప్రాజెక్టు తెలుగుదేశం ప్రభుత్వ సారథ్యంలో నిర్మించుకోవడం ఒక అదృష్టం. దేశంలో జాతీయ ప్రాజెక్టులు అనేకం దశాబ్దాల తరబడి ఇంకా పూర్తికాని నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పోలవరాన్ని శరవేగంగా నిర్మించుకునే అవకాశాన్ని సాధించుకోవడం ఒక సాహసోపేతమైన సంకల్పం.

కేంద్ర ప్రభుత్వ నిధుల విడుదలకు ఎదురు చూడకుండా రాష్ట్ర ప్రభుత్వమే ముందస్తుగా ఖర్చు చేసి కేవలం 5 ఏళ్లలో 67% పనులు పూర్తి చేసుకోవడం మన సమర్థతకు గీటురాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని, పరికరాలను, యంత్రాలను సేకరించుకుని 24 గంటల్లో 32,315 క్యూబిక్ మీటర్ల సిమెంటు కాంక్రీట్ పనులను పూర్తి చేసిన ప్రపంచ రికార్డు తెలుగువాడి ధీశక్తికి ఒక మచ్చుతునక. 2019 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసి గ్రావిటీ విధానంలో నీటిని కాలువల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అందించాలన్న స్థిర సంకల్పం ఆంధ్రప్రదేశ్ ప్రజల శక్తియుక్తులకు దర్పణం.

ప్రగతిలో పరుగు

నవ్యాంధ్రప్రదేశ్‌కు ఉన్న 974 కి.మీ.ల తీరప్రాంత అవకాశాలను సద్వినియోగపరచుకునేందుకు భావనపాడు, రామాయపట్నం, మచిలీపట్నం పోర్టులకు కావలసిన భూసమీకరణ చేసి పనులు ప్రారంభించుకోవడం రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన సందర్భం. తిరుపతి, గన్నవరం, విశాఖపట్నం విమానాశ్రయాలను అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయాలుగా మలచి ప్రపంచ వైమానిక పటంలో అమరావతికి గుర్తింపు సాధించి అంతర్జాతీయ విమాన సేవలు నడపడం ఒక చరిత్ర. విద్య, వైద్య రంగాలకు బలమైన పునాదులు కల్పించే దిశగా

20 కి పైగా సంస్థలను కేవలం కొత్త రాష్ట్రం ఏర్పడిన రెండేళ్లలో ప్రారంభించుకోవడం మన లక్ష్య సాధనకు నిదర్శనం. ప్రారంభించిన 9 నెలల్లో తెలుగుదేశంపార్టీని అధికారంలోకి తెచ్చిన నందమూరి తారకరామారావుగారి స్ఫూర్తితో, అవగాహన పత్రం కుదుర్చుకున్న 9 నెలల్లోనే అనంతపురంలో కియా కార్ల పరిశ్రమను స్థాపించి తొలి కారును విడుదల చేయడం ఒక ఘన చరిత్ర. కరువు సీమలో కియా కార్లు పరుగులు తీయడం రాయలసీమకే గర్వకారణం.

రాష్ట్రం ఏర్పడిన 60 రోజుల్లోనే 22 మి.యూ. లోటు నుండి మిగులు విద్యుత్ రాష్ట్రంగా తయారు చేసుకోవడం అనితర సాధ్యం. దశాబ్దాల కలగా మిగిలిన రాయలసీమలోని అనంతపురం, మదనపల్లి, కుప్పం, పులివెందుల లాంటి చివరి ప్రాంతాలకు కృష్ణా జలాలను తరలించడం ఆ ప్రాంత ప్రజలకు ఊహకందని విజయం.

సంతృప్త స్థాయిలో సంక్షేమం

రూ.200 చాలీచాలని పెన్షన్‌తో 54 లక్షల మంది పేద, ముసలి, వితంతు, వికలాంగ సోదర సోదరీమణులు కునారిల్లుతున్న స్థితి నుండి రూ.2,000కు పింఛను పెంచి వారిలో ఆత్మగౌరవం పెంచాం. "ఎన్‌టిఆర్ భరోసా" ఇచ్చాం. కోటి మంది మహిళలను ఆర్థికాభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తూ ఒక అన్నగా రూ.20 వేలు 'పసుపు-కుంకుమ' తెలుగుదేశం ప్రభుత్వం మహిళలకు అందించిన పుట్టింటి కానుక. రైతుల ఆదాయం పెంచేందుకు రూ.24,500 కోట్ల రుణమాఫీతోపాటుగా ఇటీవల ప్రవేశపెట్టిన 'అన్నదాతా సుఖీభవ' పథకం వ్యవసాయం లాభసాటిగా చేస్తామన్న తెలుగుదేశం హామీకి వాస్తవ రూపం.

గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో రూ.80 వేల కోట్లతో మనం నిర్మిస్తున్న 30 లక్షల శాశ్వత గృహాలు గృహనిర్మాణ రంగంలో నవశకానికి నాంది. ప్రతి ఇంటికి రూ.15,000 లతో మరుగుదొడ్డి నిర్మించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఓడీయఫ్‌గా ప్రకటించుకోవడం మహిళలపట్ల మన ప్రభుత్వానికున్న గౌరవం. నిర్లక్ష్యానికి గురైన దళిత, గిరిజన మారుమూల గ్రామాల్లో 25 వేల కి.మీ. సిమెంటు కాంక్రీటు రోడ్లు నిర్మించి పట్టణాలకు తీసిపోని విధంగా గ్రామీణ వసతులు అభివృద్ధి చేసుకున్నాం. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా వెన్నెల లాంటి వెలుగునిచ్చే ఎల్ఈడీ దీపాలను ఏర్పాటు చేసుకున్నాం. పట్టణాలు స్మార్ట్ సిటీలుగాను, గ్రామాలు పరిశుభ్రమైన ఆవాసాలుగాను ఉండేందుకు అన్ని చర్యలు చేపడుతున్నాం. సురక్షిత మంచినీటి సరఫరా కోసం ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నాం.

యువతతోనే మన రాష్ట్ర భవిత

యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన కోసం తెలుగుదేశంపార్టీ అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. పరిశ్రమల స్థాపన ద్వారా ఉపాధి కల్పించే దిశగా ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాం. యువతకు ఉద్యోగార్హతలను, నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు 'ముఖ్యమంత్రి యువనేస్తం' పథకం ద్వారా నెలకు రూ.2,000 భృతి అందిస్తున్నాం. పలు రంగాలలో మనం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలనే దేశ స్థాయిలో ఇతర రాష్ట్రాలు అమలుజరపడం మనందరికీ గర్వకారణం. 730 పైగా ప్రశంసాపత్రాలు, జాతీయ-అంతర్జాతీయ సంస్థల నుండి మనకు లభించడం, మన ప్రభుత్వం చేసిన కృషికి, దక్షతకు మరపురాని చిహ్నాలు.

విజ్ఞతతో ఆలోచించండి ! విచక్షణతో ఓటు వేయండి !!

ఇవన్నీ కేవలం తొలి అడుగులు మాత్రమే. ఇదే స్ఫూర్తితో, ఇదే లక్ష్యంతో, ఇదే శ్రమ శక్తితో సాంకేతికతను, అనుభవాన్ని జోడించి మన రాష్ట్రం 2024 నాటికి దేశంలో అగ్రగామి రాష్ట్రాల్లో ఒకటిగా రూపొందాలనే సత్సంకల్పంతో తెలుగుదేశంపార్టీ "2019 ఎన్నికల ప్రణాళికా పత్రాన్ని" ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సవినయంగా సమర్పిస్తున్నాం. ఈ ప్రణాళికలో ప్రకటించిన అంశాలన్నీ పూర్తిస్థాయిలో అమలుజరిపి మీ అభివృద్ధికి తోడ్పడాలని, మీ కళ్ళల్లో ఆనందపు వెలుగులు చూడాలని నా ఆకాంక్ష. శరవేగంతో రాష్ట్రాభివృద్ధి జరగాలంటే ఆంధ్రప్రదేశ్ పేద ప్రజల ఆదాయం గౌరవప్రదంగా పెరగాలంటే, శాంతిభద్రతలు, మహిళలకు రక్షణ, ఆర్థిక స్వావలంబనలో మహిళల భాగస్వామ్యం కావాలంటే "తెలుగుదేశం ప్రభుత్వం మళ్లీ రావాలి". యువతకు ఉపాధి అవకాశాలు పెంచే నైపుణ్యత, పరుగులుతీసే పరిశ్రమలు, పెట్టుబడులు, కనీస ఆదాయం లభించే సురక్షిత ఉపాధిని ఎవరు సాధించగలరో ప్రజల్లో చర్చ జరగాలి. ఆనందకరమైన, ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్‌ను ఎవరు నిర్మించగలరో ప్రజలు విశ్లేషణ చేయాలి.

నేను, నా ప్రభుత్వం కష్టపడింది 5 కోట్ల ఆంధ్ర ప్రజల అభ్యున్నతి కోసం, దేశ విదేశాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజల గౌరవాన్ని నిలబెట్టడం కోసం మాత్రమే. అటువంటి పాలనను ఇచ్చే పార్టీని మరలా గెలిపించుకోవడం 5 కోట్ల ఆంధ్ర ప్రజలు వారి బాధ్యతగా స్వీకరించాలని నా విజ్ఞప్తి.

రాష్ట్రంలో శరవేగంగా సాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరాటంకంగా ముందుకు సాగాలంటే, పలు ప్రతిష్టాత్మక పథకాలు విజయవంతంగా పూర్తి కావాలంటే... అనుభవం, ముందుచూపు, సమర్థ నాయకత్వం కలిగిన తెలుగుదేశంపార్టీని బలపరచాలని కోరుతున్నాం. విజ్ఞతతో, విచక్షణతో ఆలోచించి రానున్న ఎన్నికల్లో మీ విలువైన ఓటును 'సైకిల్' గుర్తుపై వేసి తెలుగుదేశంపార్టీకి అఖండ విజయం చేకూర్చాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

ఇట్లు
మీ

(నారా చంద్రబాబు నాయుడు)

వ్యవసాయం - అనుబంధ రంగాలు

రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం మన రాష్ట్రం సాధించిన అపూర్వ విజయం. వరుసగా 4 ఏళ్లు లోటు వర్షపాతం ఉన్నప్పటికీ నదుల అనుసంధానం, సమర్థ నీటి నిర్వహణ, భూగర్భజలాల పెంపు ద్వారా, సూక్ష్మసేద్యం ద్వారా వ్యవసాయ రంగంలో సత్ఫలితాలు సాధించాం. 2014 మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా "9 గం. ఉచిత విద్యుత్తు హామీని" నెరవేర్చాం. సమర్థ నీటి నిర్వహణ, కొత్త ఆయకట్టుకు సాగునీటి సౌకర్యం కల్పించడం, రూ.24,500 కోట్ల రుణమాఫీ, పంట రుణాల వితరణ, మెరుగైన విస్తరణ సేవలు, వ్యవసాయ పంటల నుండి పండ్ల తోటల వైపు, ఆక్వా కల్చర్, పాడి పరిశ్రమ తదితర రంగాలకు రైతులను మళ్లించి వ్యవసాయం, అనుబంధ రంగాలలో 11% వృద్ధిని (జాతీయ స్థాయిలో 2.9%) సాధించగలిగాం. పండ్ల తోటల ద్వారా రాయలసీమ జిల్లాల్లో ఉత్పత్తి రెండింతలైంది. డ్రిప్ ఇరిగేషన్‌లో అనంతపురం జిల్లా దేశంలోనే 2వ స్థానం సాధించడం తెలుగుదేశం ప్రభుత్వ విజయం. యాంత్రీకరణ పథకం కింద సబ్సిడీ ధరపై ట్రాక్టర్లు ఇవ్వడమే కాకుండా ట్రాక్టర్లపై జీవిత కాలపు పన్ను రద్దుచేశాం, రైతులకెంతో మేలు చేశాం. 35 లక్షల భూసార పరీక్ష కార్డులు పంపిణీ చేసి రైతులకు 3.1 లక్షల మెట్రిక్ టన్నుల సూక్ష్మపోషకాలు ఉచితంగా అందజేశాం. రైతులకు పంట రుణాలు పెద్దఎత్తున అందించిన చరిత్ర తెలుగుదేశం ప్రభుత్వానిది. పంట రుణాలను రెండు, మూడు రెట్లు చేశాం. కౌలు రైతులకు రుణ పరపతి కల్పించడంలో ఆంధ్రప్రదేశ్

ఆగ్రగామిగా ఉంది. 2018-19 లో 11 లక్షల మంది కౌలు రైతులు రూ.5,054 కోట్ల పంట రుణాలు అందించడం ఒక రికార్డు. రెండేళ్ళలో రూ.10 వేల కోట్ల పంట రుణాలు కౌలురైతులకు ఇచ్చాం. పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తుల కొరకు ఆంధ్రప్రదేశ్ సేంద్రియ ఆహార ఉత్పత్తి కేంద్రంగా మారింది. ఇప్పటివరకు 5.23 లక్షల మంది రైతులు ప్రకృతి వ్యవసాయం చేపట్టారు.

రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గించేందుకు 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ప్రవేశపెట్టి 5 ఎకరాల లోపు రైతులకు రూ.15 వేలు (కేంద్రం ఇచ్చే రూ.6 వేలు కలిపి), 5 ఎకరాలు పైబడిన రైతులకు రూ.10 వేలు పెట్టుబడి సహాయం క్రింద ఇస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా కౌలు రైతులకు కూడా వచ్చే ఖరీఫ్ నుంచి రూ.15 వేలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నాం.

2004-14 మధ్య అస్తవ్యస్తమైన "ఆదర్శ రైతుల" స్థానంలో వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించి రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలను అందించాం. విత్తనాలకు, ఎరువులకు, పురుగు మందులకు కొరత లేకుండా సకాలంలో రైతులకు అందించాం. గతంలో లాఠీఛార్జీలు, పోలీసు స్టేషన్లలో పంపిణీ లేకుండా చేశాం. పగటిపూట విద్యుత్ సరఫరా చేయడం ద్వారా కరెంటు షాక్‌కు, పాము కాట్లకు రైతులు బలికాకుండా కాపాడాం. ప్రభుత్వం చేపట్టిన అనేక వినూత్న కార్యక్రమాల వల్ల రాష్ట్రంలో అన్ని పంటల్లో ఉత్పాదకత పెరిగింది. వరి ధాన్యం ఉత్పాదకతలో ఆంధ్రప్రదేశ్ దేశంలో 2వ స్థానంలోను, మొక్కజొన్న, జొన్న ఉత్పాదకతలో ప్రథమ స్థానంలోను ఉంది. ఉద్యానవన పంటల విస్తీర్ణం 11.4 లక్షల హెక్టార్ల నుండి గత 5 ఏళ్లలో 16.7 లక్షల హెక్టార్లకు పెంచాం. అందువల్లే వ్యవసాయ రంగంలో ఆదాయం రెండింతలైంది.

వ్యవసాయం - భవిష్యత్ ప్రణాళిక

కరవు, తుఫాన్లు అధిగమించి గత నాలుగేళ్లలో వ్యవసాయ రంగంలో సరాసరి 11% వృద్ధి రేటు సాధించిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. వ్యవసాయ అనుబంధ రంగాలైన ఉద్యాన పంటలు, ఆక్వా, డెయిరీ రంగాలు రాష్ట్ర వృద్ధిలో తమ వాటాను పెంచుకోవడమే కాక, అత్యున్నత వృద్ధి రేట్లను సాధించాయి. అనంతపురం, చిత్తూరు, కర్నూలు, కడప జిల్లాలు ఉద్యాన పంటల కేంద్రాలుగా వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. 2023-24 నాటికి ఈ రాష్ట్రం "సేంద్రీయ ఆహార ఉత్పత్తి కేంద్రం"గా మారాలన్నదే మా విజన్ లక్ష్యం. వ్యవసాయంలో లాభాలు పెంచడం, వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ జరపడంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తాం. 2024నాటికి 60 లక్షల మంది రైతులతో పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం చేయించడం, సాగునీటి వసతి కలిగిన ప్రాంతాన్ని పెంచడం, వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులను అవలంబించడం, ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని పెంచడం, బిందు, తుంపర్ల సాగును సంతృప్తికరస్థాయికి తీసుకెళ్లడం 10 ఏళ్లలో తెలుగుదేశం ప్రభుత్వం ముందు ఉన్న ప్రాధాన్యతాంశాలు.

లాభసాటిగా వ్యవసాయాన్ని వృద్ధి చేసేందుకు రానున్న 5 ఏళ్లలో మనం అవలంబించనున్న విధానాలు :

- ఎం.యస్. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు యథాతథంగా అమలుపరుస్తాం.
- అన్నదాత సుఖీభవ' పథకం రానున్న 5 ఏళ్లలో కూడా అమలు చేస్తాం.
- వ్యవసాయ ఉత్పత్తులకు లాభసాటి ధర లభించే విధంగా అగ్రికల్చరల్ మార్కెటింగ్ వ్యవస్థలను బలోపేతం చేస్తాం.
- రైతులందరికీ ఉచితంగా 'పంటల బీమా పథకం' అమలు చేస్తాం.
- వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ ధరల ఒడిదుడుకులను తట్టుకునేందుకు 'ధరల స్థిరీకరణ నిధి' (మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్) రూ.5 వేల కోట్లతో ఏర్పాటు చేస్తాం.
- పట్టణ ప్రాంతాలకు అవసరమైన తాజా కూరగాయలు, పండ్లు సరఫరా కోసం ప్రకృతి వ్యవసాయం చేపట్టి రైతులకు అదనపు ఆదాయం చేకూరుస్తాం.
- పెట్టుబడి లేని సహజ వ్యవసాయం (జెడ్‌బిఎన్‌ఎఫ్) కార్యక్రమం క్రింద రైతుల ఉత్పత్తులకు నాణ్యమైన ధర లభించేందుకు మార్కెటింగు నెట్‌వర్క్ ఏర్పాటు చేస్తాం.
- గిరిజన రైతులకు విత్తనాలు, తదితర ఇన్‌పుట్స్ ఐటీడీఏ ద్వారా ఉచితంగా అందిస్తాం.
- రైతులకు 12 గంటలు ఉచిత విద్యుత్ పగటిపూట సరఫరా చేస్తాం.
- రాష్ట్రంలో 191 మార్కెట్ యార్డులున్నాయి. వ్యవసాయం లాభసాటి చేయడానికి, వ్యవసాయ ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి, మార్కెటింగ్ చేయాల్సిన అవసరం ఉంది. మండల స్థాయిలో ఈ మార్కెట్ కేంద్రాలలో ఫుడ్ ప్రాసెసింగ్ చేసి, క్రయ విక్రయాలు చేయడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం చేకూరుతుంది. ఇందుకోసం ప్రతి మండల కేంద్రంలో మార్కెట్‌యార్డులు ఏర్పాటుచేస్తుంది.

హార్టీకల్చర్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

- పండ్లు, కూరగాయలు నిల్వచేసి ప్యాకింగ్ చేసే సాంకేతిక సదుపాయాలను కల్పించి రైతుకు ఎక్కువ ఆదాయం వచ్చే ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు ఉదారంగా రాయితీలు కల్పిస్తాం.
- ఆంధ్రప్రదేశ్‌ని ఒక "హార్టీకల్చర్ హబ్"గా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రస్తుతం 40 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఉద్యాన పంటలను కోటి ఎకరాలకు విస్తరింపచేస్తాం.
- రానున్న 5 ఏళ్ళలో 34 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఉచితంగా డ్రిప్ ఇరిగేషన్ అమలు చేస్తాం.
- కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు, రైపెనింగ్ చాంబర్స్, ప్యాక్ హౌస్‌లు, ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం ద్వారా విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేయుటకు రైతులకు, ఎంట్రప్రెన్యూర్స్‌కు రాయితీలు అందిస్తాం.
- రక్షిత సేద్యాన్ని (పాలీ హౌస్ మరియు షేడ్ నెట్ హౌస్) ప్రోత్సహించి అధిక విలువ కలిగిన కూరగాయలు, పూలు పండించటం ద్వారా రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తాం.
- వ్యవసాయ మరియు అనుబంధ రంగాల్లో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్.పి.ఓ.లు) 1000 ఏర్పాటు చేసి 10,00,000 మంది రైతులను భాగస్వాములను చేస్తాం.
- పంట నూర్పిళ్ళ అనంతరం పంటల ప్రాసెసింగ్ మరియు మార్కెటింగ్ సదుపాయాల కల్పనకు ఎఫ్‌పిఓలకు 75% రాయితీ కల్పించడమే గాక, రైతులు పండించిన పంట ఉత్పత్తులను నేరుగా విక్రయించుకునేలా ఏర్పాట్లు చేస్తాం.

మత్స్యరంగం

ఆక్వా రంగంలో ఆంధ్రప్రదేశ్ గణనీయమైన ప్రగతిని సాధించింది. జాతీయ స్థాయిలో రొయ్యల సాగులోనూ, మంచినీటి చేపల ఉత్పత్తిలోనూ మొదటి స్థానంలోను, సముద్ర చేపల ఉత్పత్తిలో 4వ స్థానంలోను ఉంది. రొయ్యల ఉత్పత్తిలో దేశంలో 65% వాటా ఆంధ్రప్రదేశ్‌కే చెందుతుంది. ఈ రంగం గత అయిదేళ్ళలో సగటున 20% వృద్ధిని నమోదు చేసింది. ఆక్వారంగం అభివృద్ధి కోసం కరెంటు ఛార్జీలను యూనిట్ ధర రూ.2లకు తగ్గించాం. దీనివల్ల ఎకరాకు కనీసం రూ.20 వేలు సాగు ఖర్చు తగ్గుతుంది. ఆక్వారంగాన్ని మరియు మరింతగా వృద్ధి చేసేందుకు రానున్న అయిదేళ్ళలో తెలుగుదేశం మరిన్ని పథకాలు అమలు చేస్తుంది.

భవిష్యత్ ప్రణాళిక

- అందుబాటులో కోల్డ్ స్టోరేజ్ సౌకర్యం లేనందున ఆక్వా రైతులు నష్టపోతున్నారు. అందుకే చిన్న రైతులకు, రైతు గ్రూపులకు రాయితీలు కల్పించి కోల్డ్ స్టోరేజ్ సౌకర్యం కల్పిస్తాం.
- ఆక్వా రంగానికి అవసరమైన "ఏరేటర్లు" తదితర సాంకేతిక పరికరాల తయారీ పరిశ్రమలకు రాయితీలు కల్పించి ఆంధ్రప్రదేశ్‌లో ప్రోత్సహిస్తాం.
- ఆక్వా రంగానికి అవసరమైన టెస్టింగ్ ల్యాబ్స్‌ను చిన్న పరిశ్రమలుగా గుర్తించి దానికి అవసరమైన రాయితీలను, సౌకర్యాలను కల్పిస్తాం.
- తీరప్రాంతాల్లో మత్స్యకారులకు జెట్టీల అవసరం ఎంతైనా ఉందని గుర్తించాం. మత్స్యకారుల అవసరం మేరకు జెట్టీల నిర్మాణాన్ని చేపడతాం.
- కోల్డ్ స్టోరేజ్ కార్పొరేషన్ ద్వారా తీర ప్రాంతాలలో కొత్తగా కోల్డ్ స్టోరేజ్‌లను ఏర్పాటు చేస్తాం.
- ఫిషరీస్ యూనివర్సిటీని పీపీపీ విధానంలో స్థాపిస్తాం.
- ఫిషరీస్ పాలిటెక్నిక్‌లను పీపీపీ విధానంలో ఏర్పాటు చేస్తాం.

పశుసంవర్ధక రంగం - భవిష్యత్ ప్రణాళిక

గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న పశు సంవర్ధక రంగంలో గత 5 ఏళ్ళలో విశేష కృషి జరిగింది. దాని ఫలితంగా దేశంలో గుడ్ల ఉత్పత్తిలో మొదటి స్థానం, పాలు, మాంసం ఉత్పత్తిలో 4వ స్థానం సాధించాం. మనం చేపట్టిన "వినూత్న పశుగ్రాస విధానం" సత్ఫలితాలు ఇచ్చింది.

- గ్రామీణ ప్రాంతాలలో లక్షలాదిమంది రైతులు, కూలీలు, మహిళలు పాడి పరిశ్రమపై ఆధారపడి ఉన్నారు. కమర్షియల్ దాణా ధర అధికంగా ఉండటం వల్ల పాడి రైతులకు ఖర్చు ఎక్కువ, మిగులు తక్కువ. కనుక దాణా ఖర్చు తగ్గించడం చాలా అవసరం. "ఎంఎస్ఎంఈల ద్వారా చిన్నచిన్న ఫీడ్ యూనిట్లను గ్రామీణ ప్రాంతాల్లో స్థాపించేందుకు రాయితీలు" కల్పించి ప్రోత్సహిస్తాం.
- పాడి రైతులకు సలహాలు ఇచ్చేందుకు గోపాలమిత్ర పథకం బాగా ఉపయోగపడింది. గోపాలమిత్రల వ్యవస్థను పటిష్టపరచి, ఖాళీలను భర్తీ చేస్తాం.
- మేలుజాతి పాడి పశువుల సరఫరా కొరకు ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ పథకాల లబ్ధిదారులు హర్యానా, పంజాబ్ లాంటి ప్రాంతాలకు వెళ్లి పశువులను కొనుగోలు చేస్తున్నారు. దూరప్రాంతాల నుండి రవాణా చేయడం వల్ల, కొత్త వాతావరణానికి అలవాటు పడలేక చాలా గేదెలు/ఆవులు చనిపోతున్నాయి. దీనిని నివారించేందుకు దూడలను పెంచేందుకు స్థానికంగానే బ్రీడింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తాం. ఈ పథకం అమలు చేయడానికి గ్రామీణ ప్రాంత యువతకు స్వయం ఉపాధి పథకం క్రింద శిక్షణ, రాయితీలు కల్పిస్తాం.
- మెట్ట ప్రాంతాల్లో విరివిగా పెంచుతున్న గొర్రెలు, మేకల మాంసాన్ని ప్రాసెస్ చేసేందుకు తగినన్ని యూనిట్లను రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం తదితర మెట్ట ప్రాంతాల్లో నెలకొల్పుతాం.
- రైతులకు అవసరమైన పరికరాలు, ఎరువులు, విత్తనాలు, రైతు పండించిన పంటలకు మార్కెటింగ్ చేసుకునేందుకు కావలసిన సౌకర్యాలు ఒకేచోట ఉన్నట్లయితే రైతులకు అనుకూలంగా ఉంటుంది. ప్రతి మండలంలో లేదా ముఖ్యమైన కూడళ్లలో రైతు సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తాం.
- యువతను వ్యవసాయ రంగంలో ప్రోత్సహించి అవసరమైన వనరులు సమకూర్చి వ్యవసాయం గౌరవప్రదమైన, లాభదాయకమైన వృత్తిగా మారుస్తాం.

ఫుడ్ ప్రాసెసింగ్ రంగం 2 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం

గత 5 ఏళ్లుగా ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక పాలసీని ప్రవేశపెట్టి పలు రాయితీలు కల్పించింది. ఫలితంగా సుమారు రూ.6,500 కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది. 60 వేల మందికి ఉపాధి, ఉద్యోగాలు లభించాయి. 334 ప్రాజెక్టులు ఉత్పత్తి ప్రారంభించాయి. ఈ రంగానికి రూ.426 కోట్లు ప్రభుత్వ రాయితీలు అందించాం. రూ. 1,500 కోట్లతో 1,100 ఫుడ్ పార్క్‌లు మంజూరు చేశాం. 5 ఫుడ్ టెస్టింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశాం. పెప్సీ, మోండిలెస్, కెలాస్, ఐటీసీ, పార్లే, జెర్సీ, టాటా, గోద్రెజ్ లాంటి పెద్ద కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటయ్యాయి.

ఫుడ్ ప్రాసెసింగ్ రంగం - భవిష్యత్ ప్రణాళిక

- రానున్న 5 ఏళ్లలో 2 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా ఫుడ్ పార్క్‌లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ చెయిన్ యూనిట్లు ఏర్పాటు చేస్తాం.
- హార్టీకల్చర్ రంగంలో 60 లక్షల టన్నులు, పాడి పరిశ్రమలో 80 లక్షల టన్నులు, ఆక్వా రంగంలో 7 లక్షల టన్నుల ఆహారాన్ని ప్రాసెస్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రపంచబ్యాంకు సహాయంతో గ్రామ సమృద్ధియోజన పథకం కింద చిన్నచిన్న ఆహార పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం.
- నియోకవర్గ స్థాయిలో "ఎంఎస్ఎంఈ కార్పొరేషన్" ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రాలు నెలకొల్పుతాం. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో కొత్త ఆవిష్కరణలకు ప్రాధాన్యతనిస్తూ "ప్రతి జిల్లాలో ఒక ఇంక్యుబేషన్ కేంద్రాన్ని" ఏర్పాటు చేస్తాం. రాష్ట్రంలోని మామిడి, అరటి పంటలకు అధిక ఆదాయం వచ్చే దిశగా మ్యాంగో బోర్డ్, బనానా బోర్డ్‌లు స్థాపిస్తాం.
- మార్కెట్ కమిటీల వద్ద ఉన్న స్థలాలను ఫుడ్ ప్రాసెసింగు, కోల్డ్ స్టోరేజి లాంటి సౌకర్యాల కల్పనకు వినియోగిస్తాం.

- రాష్ట్రంలో వరిధాన్యం ఉత్పత్తి మెండుగా ఉన్నది. ప్రస్తుతం బియ్యాన్ని యథాతథంగా ఆహారంగా వినియోగించడం కానీ, విదేశాలకు ఎగుమతి చేయడం కానీ జరుగుతోంది. తద్వారా ఆశించినంత ధర రైతుకు రావడం లేదు. థాయ్‌లాండ్, జపాన్, చైనా వంటి దేశాల్లో బియ్యం నుండి పలు రకాల తినుబండారాలు, అల్పాహార సరుకులను తయారుచేసి అధిక ధరలకు అమ్ముతారు. అటువంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆంధ్రప్రదేశ్‌కు తెప్పించి వరికి అధిక ధర లభించే విధంగా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఎక్కువ అవకాశాలు కల్పిస్తాం.
- చిరుధాన్యాల వినియోగం ఇటీవల కాలంలో బాగా పెరిగినందున, మెట్ట ప్రాంతాల్లో పండించే చిరుధాన్యాల ప్రాసెసింగ్, మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు ప్రాసెసింగ్ కేంద్రాలను మెట్ట ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తాం.
- వరి, చిరుధాన్యాల నుండి వ్యాల్యూయాడెడ్ ప్రోడ్రక్ట్స్ తయారీకి మార్కెటింగు సౌకర్యం కల్పించేందుకు విదేశాల్లో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కొన్ని డెమాన్‌స్ట్రేషన్ యూనిట్లు స్థాపించి అటువంటి పరిశ్రమలు పెట్టేందుకు ప్రభుత్వ సహాయం అందిస్తాం.
- గిరిజన ప్రాంతాల్లో పండించే వ్యవసాయ ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసే యూనిట్ల స్థాపనకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తాం.

నీటిపారుదల రంగం

జలయజ్ఞం పేరిట 2004-14 మధ్య చేపట్టిన ప్రాజెక్టులు అవినీతికి ఆలవాలమై అసంపూర్తిగా మిగిలాయి. నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కరవురహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు జలవనరుల సంరక్షణ చేయడం, నదుల అనుసంధానంతోపాటు అన్ని పెండింగ్ ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయడం ప్రధాన ఎజెండాగా చేపట్టాం. జలవనరుల అభివృద్ధితోపాటు సూక్ష్మ సేద్యం చేయడం ద్వారా రాష్ట్రాన్ని కరవురహిత రాష్ట్రంగా మార్చాలన్నదే తెలుగుదేశం పార్టీ లక్ష్యం. గత 5 ఏళ్లలో రూ.68,479 కోట్లు ఖర్చుచేసి 32 లక్షల ఎకరాలకు అదనంగా నీటి సౌకర్యం, ఆయకట్టు స్థిరీకరణ చేశాం. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేందుకు, కేంద్రం బాధ్యతను కూడా రాష్ట్ర ప్రభుత్వమే తన భుజస్కంధాలపై వేసుకుని రూ.10 వేల కోట్లకు పైగా రాష్ట్ర ఖజానా నుంచి నిధులు వెచ్చించి 67% పనులు పూర్తి చేశాం. మనం ఖర్చు చేసిన డబ్బులో కేంద్ర ప్రభుత్వం ఇంకా రూ.4,500 కోట్లు ఇవ్వవలసి ఉంది.

ఎగిసిన పట్టిసీమలో నీరు - మెరిసిన రాయలసీమ పైరు

పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేలోపుగా గోదావరి జలాల సద్వినియోగానికి పట్టిసీమ పథకాన్ని పూర్తిచేసి కృష్ణాడెల్టాలో రూ.44 వేల కోట్ల విలువైన పంట దిగుబడులను సాధించాం. పట్టిసీమ ద్వారా గోదావరిని కృష్ణానదితో అనుసంధానం చేశాం. 62 ప్రాజెక్టులు చేపట్టి 5 ఏళ్లలో 23 ప్రాజెక్టులు పూర్తి చేశాం. నీరు-చెట్టు, నీరు-ప్రగతి కింద 7.11 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించాం. 3,587 గొలుసు కట్టు చెరువులు, 8.35 లక్షల పంట కుంటల ద్వారా 84.51 టీఎంసీల నీటిని నిల్వ చేయగలిగాం. గత ప్రభుత్వాలు ఎన్నికలు జరపకుండా సాగునీటి సంఘాల వ్యవస్థను నిర్లక్ష్యం చేశాయి. 7 సంవత్సరాల తర్వాత సాగునీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు నిర్వహించి నీటి యాజమాన్యంలో రైతులను భాగస్వామ్యం చేశాం.

> పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేలోపుగా పట్టిసీమ పథకాన్ని పూర్తిచేసి కృష్ణాడెల్టాలో రూ.44 వేల కోట్ల విలువైన పంట దిగుబడులను సాధించాం.

గాలేరు-నగరి

నీటిపారుదల రంగం- భవిష్యత్ ప్రణాళిక

- ఆంధ్రప్రదేశ్‌ను కరవురహిత రాష్ట్రంగా మారుస్తాం.
- జలవనరుల అభివృద్ధి ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను కరువు లేని రాష్ట్రంగా, ప్రతి కుటుంబానికి జలభద్రత గల రాష్ట్రంగా మార్చాలన్నది తెలుగుదేశం పార్టీ సంకల్పం.
- తాగునీటికి, సాగునీటికి, పరిశ్రమలకు పుష్కలంగా నీరు అందించడం మా లక్ష్యం.
- తెలుగుదేశం పార్టీ ముందు ఉన్న బృహత్ లక్ష్యం 2 కోట్ల ఎకరాల భూమిని సాగులోకి తీసుకురావడం. 3 మార్గాల ద్వారా ఇది సాధిస్తాం. 1. ప్రస్తుతం కొనసాగుతున్న అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయడంతో పాటు నదుల అనుసంధానం చేయడం, 2. సూక్ష్మసేద్యంతో పాటు సాంకేతికతను వినియోగించి సమగ్ర నీటి నిర్వహణ చర్యలు, 3. నీటి పొదుపు చర్యలు.
- రాష్ట్రంలోని 13 జిల్లాలతో పాటు 5 రాష్ట్రాలకు ఉపయోగకరమైన మన జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ పనులు ఇప్పటికే 67%కి పైగా పూర్తయ్యాయి. 2019లో పోలవరం ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి 40 లక్షల ఎకరాలకు నీరు అందిస్తాం. 960 మెగావాట్ల జలవిద్యుత్ ప్రాజెక్టును పూర్తి చేస్తాం.
- పోలవరం కాలువల ద్వారా ప్రకాశం బ్యారేజ్‌కి ఎగువన కృష్ణా నదిలోకి 80 శతకోటి ఘనపుటడుగుల (టీఎంసీ) గోదావరి నీటిని మళ్ళించడం జరుగుతుంది. ఆ నీటిని ప్రకాశం బ్యారేజి క్రింద వున్న ఆయకట్టుకు తరలించి, తద్వారా శ్రీశైలం ప్రాజెక్టులో ఆదా చేసిన 80 టీఎంసీల నీటిని రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలోని ప్రాంతాలకు తరలిస్తాం.
- పోలవరం పూర్తి చేయడం ద్వారా పరిశ్రమల కోసం 23.44 టీఎంసీల నీరు అందివ్వడమే కాకుండా విశాఖ నగరానికి కావలసిన తాగునీరు కూడా అందించాం. 540 గ్రామాల్లో 28.5 లక్షల మందికి తాగునీటి వసతిని కల్పిస్తాం.

మీ భవిష్యత్తు నా బాధ్యత

పోలవరం పూర్తి చేస్తాం...

శరవేగంగా 62 ప్రాధాన్యత ప్రాజెక్టుల నిర్మాణం

వీటిలో 19 ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి. 4 ప్రాజెక్టులు పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి. 28 ప్రాజెక్టుల పనులు జరుగుతుండగా మరో 11 కొత్త ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టాం. రాబోయే 3ఏళ్లలో వీటన్నింటినీ పూర్తి చేస్తాం.

			ఆయకట్టు (ఎకరాల్లో...)	
			కొత్తది	స్థిరీకరణ
(1)	ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు	28	11,87,588	22,39,136
(2)	కొత్త ప్రాజెక్టులు	11	3,48,835	3,46,315
	మొత్తం	39	15,36,423	25,85,451

'పంచనదుల మహాసంగమం' తెలుగుదేశం లక్ష్యం

ఇప్పటికే గోదావరి-కృష్ణా నదులను పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా అనుసంధానం చేశాం. రానున్న రోజుల్లో ఈ క్రింది పథకాల ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో నదుల అనుసంధానం చేసి సాగునీటికి, తాగునీటికి కొరత లేకుండా చేస్తాం.

(1) గోదావరి-పెన్నా అనుసంధానం,

(2) గోదావరి-చంపావతి (ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా) అనుసంధానం,

(3) నాగావళి - స్వర్ణముఖి, వేగావతి అనుసంధానం,

(4) చంపావతి వంశధార - నాగావళి అనుసంధానం,

(5) వంశధార - బహుదా అనుసంధానం

చిన్నతరహా సాగు నీటి రంగంపై దృష్టి

మొత్తం 40,817 చిన్నతరహా చెరువులు కింద 25.60 లక్షల ఎకరాల ప్రస్తుత ఆయకట్టుకు సాగు నీటి సౌకర్యాలు కల్పిస్తున్నాం. ఈ మొత్తం ఆయకట్టులో పూర్తి స్థాయిలో సేద్యం జరిగేందుకు వీలుగా ఈ చిన్ననీటి వనరులను దశలవారీగా రానున్న 5 ఏళ్లలో అభివృద్ధి చేస్తాం.

జలసంరక్షణ చర్యలతో సత్ఫలితాలు

నీటిని పొదుపుగా వాడడం, సమర్థంగా వినియోగించడం ద్వారా తాగు, సాగునీటి సమస్యలను అధిగమిస్తాం. చెరువుల పునరుద్ధరణ, గొలుసుకట్టు చెరువుల అభివృద్ధి, చెరువుల పూడికలు తీయడం, చెక్ డ్యామ్‌ల నిర్మాణం తదితర కార్యక్రమాలను విస్తృతంగా చేపడతాం. వీటి వల్ల చిన్న తరహా చెరువుల నీటి నిల్వ సామర్థ్యం పెరిగి, భూగర్భజలాలు గణనీయంగా పెరుగుతాయి.

భూగర్భ జలాల మట్టం 3-8 మీటర్ల మధ్య ఉండేలా జల సంరక్షణ పనులు చేపడుతూ నదుల అనుసంధానం చేయడం, మిగిలిన సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి, నీటి సంరక్షణ విధానాల ద్వారా నీటి వినియోగ సమర్థతను 60 శాతానికి పెంచుతాం. ఇటువంటి చర్యల ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో కరువు ఛాయలే లేకుండా చేయాలన్నది తెలుగుదేశం ప్రభుత్వ లక్ష్యం.

> **భూగర్భ జలాల మట్టం 3-8 మీటర్ల మధ్య ఉండేలా జల సంరక్షణ పనులు చేపడుతూ నదుల అనుసంధానం చేయడం, మిగిలిన సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి, నీటి సంరక్షణ విధానాల ద్వారా నీటి వినియోగ సమర్థతను 60% కి పెంచుతాం.**

ఏపీ సమగ్ర నీటిపారుదల, వ్యవసాయ పరివర్తన ప్రాజెక్ట్

వ్యవసాయ ఉత్పాదకతను పెంచి, లాభదాయక వనరులను సమకూర్చేలా ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేయాలని తెలుగుదేశం ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోంది. ఈ పథకం ద్వారా 1,000 చెరువుల కింద 2.28 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించాలన్నది లక్ష్యం.

మహిళా సాధికారత - బాలబాలికల భవిష్యత్తు

మహిళల సాధికారత తెలుగుదేశం పార్టీ లక్ష్యం. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో మహిళలకు ప్రోత్సాహం ఇచ్చింది. మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించడం, మహిళలకు ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించడం... అన్నీ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే జరిగాయి.

గత 5 సంవత్సరాలలో పేద వర్గాలలోని మహిళల అభివృద్ధికి బలమైన పునాదులు వేసింది. పసి పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించడం కోసం "న్యూట్రిషన్ మిషన్" ఏర్పాటు చేశాం. పంచాయితీలలో "న్యూట్రి గార్డెన్స్" ప్రారంభించి ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాం. గిరిజన ప్రాంతాలలో చిన్న పిల్లల్లోని ఆహార లోపాలు సరిదిద్దేందుకు గిరిగోరుముద్దలు తదితర పథకాలు ప్రవేశపెట్టాం. అంగన్‌వాడీలలో మంచినీటి వసతి, మరుగుదొడ్ల వసతి కల్పించడం జరిగింది. 18,300 అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలు నిర్మించాం. అంగన్‌వాడీ కార్యకర్తల జీతభత్యాలు రూ.4,200 నుండి రూ.10,500కు పెంచాం. అంగన్‌వాడీ హెల్పర్లకు రూ.2,200 నుండి రూ.6,000లకు పెంచాం. 55 వేల మంది కార్యకర్తలకు స్మార్ట్ ఫోన్లు ఇచ్చి మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తున్నాం. గత అయిదేళ్ళలో మహిళ-శిశు సంక్షేమానికి రూ.7,860 కోట్లు ఖర్చు చేశాం. "వెలుగు" సిబ్బంది, మహిళా సమాఖ్య కో-ఆర్డినేటర్‌ల వేతనాలు పెంచాం.

లక్ష కోట్లతో మహిళల సంక్షేమం

గత 5 సంవత్సరాల్లో మహిళ-శిశు సంక్షేమం కోసం వినూత్న కార్యక్రమాలు చేపట్టాం. 16.9 లక్షల మంది 3 ఏళ్ళలోపు పిల్లల కోసం బాలామృతం సరఫరా చేశాం. రాష్ట్రంలోని 257 ICDS ప్రాజెక్టులలో ఉన్న 6.2 లక్షల మంది గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం అందించాం. పోషకాహార

లోపాన్ని తగ్గించడానికి రాష్ట్రం కోసం ప్రత్యేకంగా న్యూట్రిషన్ మిషన్ ఏర్పాటు చేశాం. గర్భిణీలు, బాలింతలకు ఆకుకూరలు, కూరగాయలు అందించడానికి 2,650 పంచాయతీలలో న్యూట్రీగార్డెన్లు ప్రారంభించాం.

12,916 పంచాయతీలు మహిళల, పిల్లల పోషణ గురించి శ్రద్ధ తీసుకునేందుకు, అంగన్‌వాడీలతో కలిసి పనిచేసేలా కృషి చేశాం. 60% పైగా రక్తహీనతతో ఉన్న మహిళలు, హై రిస్క్ మహిళలు, పోషకాహార లోపం ఉన్న పిల్లల కోసం "బాల సంజీవని" కార్యక్రమాన్ని ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రూ.360 కోట్లతో అమలు చేశాం. గిరిజన ప్రాంతాలలో మారుమూల, కొండ ప్రాంతాలలో 2,187 "చంద్రన్న గిరిపోషణ కేంద్రాలు" ఏర్పాటు చేశాం.

పట్టణ ప్రాంతాలలో ప్రయివేటు ప్రీ-స్కూల్ లకు ధీటుగా మునిసిపల్ శాఖ భాగస్వామ్యంతో ప్రీ-స్కూల్ పిల్లల కోసం నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ లను 4,906 అంగన్ వాడీ కేంద్రాలతో ఏర్పాటు చేశాం. ఈ 5 సంవత్సరాల కాలంలో 18,301 అంగన్ వాడీ కేంద్రాల భవనాలు, 103 సీడీపీఓ కార్యాలయాలకు భవనాలు నిర్మించాం.

దీపం పథకం

మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం ఉద్దేశించి తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన పథకం 'దీపం' పథకం. ఈ పథకం కింద 1999-2014 మధ్య 25.82 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఇస్తే, 2014 నుంచినేటి దాకా 30.61 లక్షల గ్యాస్ కనెక్షన్ల పంపిణీ ఒక రికార్డు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి 100% వంటగ్యాస్ కనెక్షన్లు అందించాం.

మీ భవిష్యత్తు నా బాధ్యత

100% వంట గ్యాస్ కనెక్షన్లు

మహిళా సాధికారత - భవిష్యత్ ప్రణాళిక

- మహిళల ఆరోగ్య రక్షణ కొరకు, పర్యావరణ పరిరక్షణ కోసం "దీపం పథకం" తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి వంటగ్యాస్ సౌకర్యం ఏర్పాటుచేసి గత 5 ఏళ్లలో 30 లక్షల పైచిలుకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరిగింది. అయితే, గ్యాస్ ధరల పెరుగుదల వల్ల పేద మహిళలు గ్యాస్ కనెక్షన్ ఉన్నప్పటికీ గ్యాస్‌ను వినియోగించుకోవడం లేదు. మహిళల ఆరోగ్యానికి ఇది ఒక కీలకమైన అవసరం కావున తెలుగుదేశం ప్రభుత్వం తెల్లకార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 6 సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలని సంకల్పించింది.
- ప్రస్తుతం "ఎన్‌టిఆర్ భరోసా" పథకం కింద పెన్షన్లు పొందేందుకు అర్హత 65 సం॥లుగా ఉంది. మహిళల ఆరోగ్యం, సామాజిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని కనీస వయస్సు అర్హత 55 సం॥లుగా చేస్తాం.
- చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించే ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వ స్థాయిలో సాధించేందుకు కృషి గట్టిగా చేస్తాం.

- "పసుపు-కుంకుమ" పథకాన్ని ప్రతి ఏటా కొనసాగిస్తాం.
- ఈ 5 ఏళ్లలో కోటి మంది మహిళలకు సుమారు రూ.లక్ష కోట్ల ఆర్థిక సహాయం అందించాం. (పసుపు-కుంకుమ రూ.18,600 కోట్లు, వడ్డీ లేని బ్యాంకు రుణాలు రూ.68,380 కోట్లు, వడ్డీ రాయితీ రూ.2,541 కోట్లు, స్త్రీ నిధి రుణాలు రూ.4,355 కోట్లు, ఉన్నతి రూ.885 కోట్లు).
- రాబోయే 5 ఏళ్లలో (2019-24) ఈ ఆర్థిక సాయాన్ని రూ.2 లక్షల కోట్లకు పెంచుతాము.
- వడ్డీ రాయితీ పథకాన్ని కొనసాగిస్తాము. ప్రస్తుతం ఉన్న వడ్డీ రాయితీ అర్హత పరిమితిని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచుతాము.
- ప్రతి నియోజకవర్గ పరిధిలో స్థాపించే చిన్న, సన్నకారు పరిశ్రమల పార్కులో మహిళా గ్రూపులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించి వారి ఉత్పత్తులు దేశ, విదేశాలలో మార్కెట్ చేసుకోవడానికి అవకాశం కల్పిస్తాం.
- జీవనోపాధికి ప్రాథమిక రంగంపై ఆధారపడిన మహిళల ఆదాయం పెరగడానికి వ్యవసాయం, హార్టీకల్చర్, ఉపాధి హామీ, మత్స్యశాఖ పథకాలతో కన్వర్జన్స్ ద్వారా సహాయం చేసి గ్రామీణ మహిళల ఆదాయాన్ని పెంచే అవకాశాలు కల్పిస్తాము.

- నైపుణ్య శిక్షణ కార్యక్రమం ద్వారా మహిళా సంఘ సభ్యులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన ఉపాధి కోసం శిక్షణ కల్పించడం జరుగుతుంది.
- ప్రతి మహిళా సంఘ సభ్యురాలి కుటుంబ ఆదాయం నెలకు కనీసం రూ.10 వేలు సాధించి అది అనేక రెట్లు పెరగడానికి పథకాలు రూపొందిస్తాము.
- రాబోయే 5 సంవత్సరాలలో దక్షిణ భారత దేశంలో కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు ధీటుగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని "పోషకాహార లోపంలేని రాష్ట్రంగా" తీర్చిదిద్దటం జరుగుతుంది.
- రాష్ట్రంలో 15,358 అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.
- పట్టణ ప్రాంతాలలో లాగానే గ్రామీణ ప్రాంతాలలో కూడా మోడల్ ప్రీ-స్కూల్ ద్వారా నాణ్యమైన విద్య అందిస్తాం. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు ప్రారంభిస్తాం.
- గిరిజన ప్రాంతాలలో అన్ని ఐటీడీఏలలో గర్భిణీలకు ప్రత్యేక సదుపాయాలు ఉన్న 'హోమ్ ఫర్ ప్రేగ్నన్ట్ విమెన్' ఏర్పాటు చేస్తాం.
- ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలోని అంగన్‌వాడీ టీచర్‌లను ప్రీ-స్కూల్ విద్యా బోధన పై సుశిక్షితులు చేసేందుకు 'ప్రాజెక్ట్ రిసోర్స్ సెంటర్' లను ఏర్పాటు చేస్తాం.
- పోషకాహార లోపంతో ఉన్న చిన్నారులకు 'ప్రత్యేక పోషకాహారాన్ని' (న్యూట్రీ మిక్స్)' జాతీయ పోషకాహార పరిశోధనా సంస్థ వారి సౌజన్యంతో తయారు చేసి రాష్ట్రంలోని అందరూ చిన్నారులకు అందిస్తాం.
- బాలామృతం తయారీ కేంద్రాన్ని టాటా ట్రస్ట్ సహకారంతో ఉమ్మడి భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తాం.
- రాష్ట్రంలో ఉన్న బాల సదనాలలో బాలల స్నేహ పూర్వకమైన వసతులు కల్పించి బాలబాలికల మానసిక/శారీరక అభివృద్ధి చేసే సంస్థలుగా మారుస్తాం.
- జిల్లాలలో ఉన్న మహిళా ప్రాంగణాలను ఆధునీకరించి కిశోర బాలికలకు మరియు నిరాధారమైన మహిళలకు నైపుణ్యం పరమైన అంశాలలో శిక్షణ ఇప్పిస్తాం.

పేదరికంపై గెలుపు

తెలుగుదేశం ప్రభుత్వం నవ్యాంధ్రప్రదేశ్‌లో పేదరికంపై గెలుపు కోసం బలహీనవర్గాల, మహిళల సంక్షేమ కార్యక్రమాలన్నీ ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి వారి సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నది. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, మైనారిటీలు, మహిళలు, దివ్యాంగులు... వీరందరి సంక్షేమం కోసం కొత్త పథకాలు ప్రవేశపెట్టి ఆ కుటుంబాల ఆదాయాన్ని పెంచి రాష్ట్ర అభివృద్ధిలో వారిని భాగస్వాములను చేసి, ప్రతి కుటుంబానికి రూ.15 వేల ఆదాయం వచ్చే దిశగా ఆ కుటుంబాల సామర్థ్యాన్ని పెంచి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములను చేయడం ఈ ప్రభుత్వం యొక్క లక్ష్యం. జనాభాలో సగభాగం ఉన్న మహిళలను రాష్ట్ర అభివృద్ధికి ప్రధాన సాధనంగా వినియోగించుకోవాలని ప్రభుత్వ సంకల్పం.

గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో స్థాపించి, పెంచి పోషించిన మహిళా పొదుపు సంఘాల ఉద్యమం, 2004-2014 మధ్య ఒడిదుడుకులకులోనై లక్ష్య సాధనలో వెనుకబడింది. నవ్యాంధ్రప్రదేశ్ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళా సంఘాల పునరుజ్జీవనానికి చర్యలు చేపట్టి కుటుంబ ఆర్థిక వ్యవస్థలో మహిళల భాగస్వామ్యం పెంచాం.

మీ భవిష్యత్తు నా బాధ్యత

ప్రతి కుటుంబానికి నెలకు రూ. 15వేల ఆదాయం

కోటి మంది మహిళలు,
లక్ష కోట్ల ఆర్థిక సహాయం

బ్యాంకు రుణాలు రూ. 68,380 కోట్లు
పసుపు-కుంకుమ రూ. 21,118 కోట్లు
స్త్రీనిధి రుణాలు రూ. 4455 కోట్లు
ఉన్నతి రుణాలు రూ. 880 కోట్లు
వడ్డీ రాయితీ రూ.2,514 కోట్లు
మొత్తం రూ. 97,347 కోట్లు
లక్ష కోట్ల దిశలో

పసుపు-కుంకుమ - రూ. 21,118 కోట్లు మహిళలకు

మహిళలు చేపడుతున్న ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలకు అండగా ఉండేందుకే "పసుపు-కుంకుమ" కార్యక్రమం తెచ్చాం. స్వయం సహాయక బృందాల్లో ప్రతి మహిళకు రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం చేయడం జరిగింది. తొలి విడతగా ఇందుకు రూ.8,604 కోట్ల వ్యయం చేశాం. 2వ విడత పసుపు-కుంకుమ క్రింద మరో రూ.10,000 అందజేశాం. 2 విడతలు పసుపు-కుంకుమ కింద గత 5 ఏళ్లలో రూ.21,118 కోట్లు పంపిణీ చేశాం. ఒక్కో మహిళకు రూ.20,000లు 2విడతలుగా అందించాం.

స్త్రీ నిధి రుణాలు - 4 రెట్లు పైన పెంచాం

స్వయం సహాయక మహిళా సంఘాలకు స్త్రీనిధి కింద 2014-15లో రూ.975 కోట్లు ఇవ్వగా, 2014-15 నుంచి నేటిదాకా 8.50 లక్షల మహిళా సంఘాలకు 4,313 కోట్లు ఇవ్వటం జరిగింది. 5 ఏళ్ళలో 4రెట్లు పైగా అందించడం ఒక రికార్డు.

దీపం పథకం క్రింద 30.61 లక్షల గ్యాస్ కనెక్షన్లు

దీపం పథకం కింద 1999-2014 మధ్య 5 ఏళ్ళలో 25.82 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఇస్తే, 2014 నుంచి నేటి దాకా 5 ఏళ్ళలో 30.61 లక్షల గ్యాస్ కనెక్షన్ల పంపిణీ ఒక రికార్డు. 15 ఏళ్లలో ఇచ్చిన కనెక్షన్లు కంటే 5 ఏళ్ళలో ఎక్కువ గ్యాస్ కనెక్షన్లు ఇచ్చాం.

"ఆదరణ-2" క్రింద 8 లక్షల కుటుంబాలకు లబ్ధి

ఆదరణ పథకం-2 ద్వారా మెగా గ్రౌండింగ్ మేళాలు నిర్వహించాం. రూ.3 కోట్ల విలువైన ఆధునిక వృత్తిపనిముట్ల పంపిణీ. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ దివ్యాంగ కార్పొరేషన్లు, 11 బిసి ఫెడరేషన్ల ద్వారా 4 దశల్లో 8 లక్షల మందికి రుణాలు అందజేశాం.

వెనుకబడిన వర్గాల ఆకాంక్షకు రూపం

11 బీసీ ఫెడరేషన్ల స్థానంలో 29 కార్పొరేషన్లు ఏర్పాటు చేశాం. కొత్తగా ఇ.బి.సి, బ్రాహ్మణ, ఆర్యవైశ్య, నూర్ బాషా కార్పొరేషన్లు ఏర్పాటు చేశాం. రూ.257.49 కోట్ల కేటాయింపుతో బి.సి భవనాలు/కాపు భవనాలు నిర్మాణంలో ఉన్నాయి.

ఎన్‌టిఆర్ భరోసా, పెన్షన్లు 10 రెట్లు పెంపు
ఏడాదికి రూ. 14వేల కోట్ల లబ్ధి

2014 లో ఆనాటి ప్రభుత్వాలు పేదలకందించిన పెన్షను కేవలం రూ.200 మాత్రమే. టీడీపీ అధికారంలోకి వచ్చాక దానిని రూ.1,000 (5 రెట్లు)కు పెంచాం. 2019 జనవరి నెల నుండి రూ.1,000 పెన్షన్ రూ.2,000 (ఐదేళ్లలో 10 రెట్ల పెంపు)గా పెంచాం. ఏడాదికి రూ. 14 వేల కోట్లు వ్యయం చేస్తున్నాం. ప్రస్తుతం 54.14 లక్షల లబ్ధిదార్లకు ఐదేళ్లలో రూ.24,618.39 కోట్ల పంపిణీ. నెలవారీగా డప్పు కళాకారులకు రూ. 3,000, చర్మకారులకు రూ. 2,000 అందజేస్తున్నాం.

చంద్రన్న బీమా - పేదలకు ధీమా - రూ.2680 కోట్ల లబ్ధి

అసంఘటిత రంగంలోని 2.50 కోట్ల మందికి గరిష్టంగా రూ.5 లక్షల వరకు చంద్రన్న బీమా వర్తింపు చేశాం. నేటికి 2.50 లక్షల మందికి రూ.2,685 కోట్లు పరిహారంగా చెల్లించాం.

చంద్రన్న బీమా పథకం పేద కుటుంబాలకు వరంగా మారింది. దురదృష్టవశాత్తూ కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబాలు వీధిన పడకుండా తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్షల బీమా సొమ్ము పేద కుటుంబాలకు ఆసరా ఇస్తున్నది. నిరుపేదల కుటుంబాలకు ఎంతో ప్రయోజనకరమైన ఈ పథకాన్ని విస్తృతపరచడమే కాకుండా బీమా సొమ్ము రూ.10 లక్షలు వచ్చే విధంగా ఈ పథకాన్ని మార్పు చేస్తాం.

చంద్రన్న పెళ్లి కానుక - రూ. 300 కోట్ల సాయం

పేద కుటుంబాలలో ఆడపిల్లల పెళ్లిళ్లకు అయ్యే ఖర్చు పెనుభారంగా మారుతున్న దృష్ట్యా తల్లిదండ్రులకు కొంత ఆర్థిక వెసులుబాటు కల్పించేందుకు ఉద్దేశించిన ఒక చక్కటి పథకం "చంద్రన్న పెళ్లికానుక". ఈ పథకం ద్వారా 18 ఏళ్లు నిండిన ఆడపిల్లల పెళ్ళిళ్ళకుగాను రూ.50 వేల వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నాం. ఇప్పటివరకు రాష్ట్రంలో 80 వేలమంది అర్హులు రిజిస్ట్రేషన్ చేసుకోగా 70 వేలమందికి ఇప్పటికే పెళ్ళికానుక రూ.300 కోట్లు పైచిలుకు అందజేశాం. రానున్న రోజుల్లో ఈ పెళ్ళికానుక మొత్తాన్ని అన్ని వర్గాల పేద ప్రజలకు అమలు చేస్తాం. అందరికీ రూ.50 వేలు / రూ.లక్ష వరకు పెంచి నిరుపేదల ఆడబిడ్డల వివాహానికి పెళ్ళికానుకగా అందిస్తాం.

అన్న క్యాంటీన్లు - రూ.5కే నాణ్యమైన ఆహారం

తెలుగుదేశం మేనిఫెస్టోలో ప్రకటించిన చెప్పినట్లుగా రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంతాలలో "అన్నక్యాంటీన్లు" ఏర్పాటుచేశాం. రూ.5లకే అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం అన్న క్యాంటీన్లలో పరిశుభ్ర వాతావరణంలో అందిస్తున్నాం. 328 అన్న క్యాంటీన్లు ప్రభుత్వం మంజూరు చేసింది. ఇప్పటికే 216 క్యాంటీన్లు పనిచేస్తున్నాయి. మిగిలిన అన్న క్యాంటీన్లు రాష్ట్రవ్యాప్తంగా మిగతా కేంద్రాల్లో ఏర్పాట్లు చేస్తాం. గ్రామీణ ప్రాంతాల్లో కూడా 20 వేల జనాభా దాటిన మేజర్ గ్రామపంచాయతీల్లోను, మండల కేంద్రాల్లోను అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తాం. రాష్ట్రవ్యాప్తంగా 1,000 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు తెలుగుదేశంపార్టీ కృతనిశ్చయంతో ఉంది.

ముఖ్యమంత్రి సహాయ నిధి - రూ. 1,523 కోట్ల ఆర్థిక సాయం

"ఎన్‌టిఆర్ వైద్యసేవ" కింద పలురకాల ఉచిత వైద్యసేవలు ప్రభుత్వం తరఫున అందిస్తున్నప్పటికీ ఎన్‌టిఆర్ వైద్యసేవ కిందకు రాని కొన్ని ప్రత్యేకమైన కేసులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ప్రత్యేకంగా నిధులు అందజేస్తున్నాం. గుండె ఆపరేషన్లు, క్యాన్సర్ ట్రీట్‌మెంట్, మూత్రపిండాల మార్పిడి మొదలైన ఎక్కువ ఖర్చుతో కూడుకున్న వ్యాధుల ట్రీట్‌మెంటు కోసం ఈ నిధులను వినియోగించడం జరిగింది. గత 5 ఏళ్లుగా రాష్ట్రంలో 2,23,000 మందికి రూ.1,523 కోట్ల ఆర్థిక సహాయం అందించాం. తీవ్ర అనారోగ్యం బారిన పడిన పేదలకు అండగా నిలిచాం, ఆ కుటుంబాలను ఆదుకున్నాం.

"గత 5 ఏళ్లుగా రాష్ట్రంలో 2,23,000 మందికి రూ.1,523 కోట్ల ఆర్థిక సహాయం అందించాం. తీవ్ర అనారోగ్యం బారిన పడిన పేదలకు అండగా నిలిచాం, ఆ కుటుంబాలను ఆదుకున్నాం.

పేదరికంపై గెలుపు-భవిష్యత్తు ప్రణాళిక

- చంద్రన్న బీమా పథకం విస్తృతపరచడమే కాకుండా బీమా సొమ్ము రూ.10 లక్షలు వచ్చే విధంగా ఈ పథకాన్ని మార్పు చేస్తాం.
- **చంద్రన్న పెళ్లి కానుక :** రానున్న రోజుల్లో ఈ పెళ్ళికానుక మొత్తాన్ని అన్ని వర్గాల పేద ప్రజలకు అమలు చేస్తాం. అందరికీ రూ.50 వేలు / రూ.లక్ష పెళ్ళికానుకగా అందిస్తాం.
- ప్రతి పేద కుటుంబానికి నెలకు రూ.15 వేల ఆదాయం కల్పించేందుకు ప్రణాళిక
- 100 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, సబ్సిడీపై ఆధునిక కుట్టు మిషన్లు ఇప్పించి, ఆధునిక పద్ధతులపై శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తాం.
- మహిళా టైలర్స్‌కు చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం

మీ భవిష్యత్తు నా బాధ్యత

రూ. 10 లక్షల పేదల బీమా

ఆర్థిక సమానత్వం కోసం తెలుగుదేశం కృషి

బలహీనవర్గాల సమగ్ర అభివృద్ధి కోసం వివిధ శాఖల మధ్య సమన్వయం సాధించేందుకు చర్యలు చేపట్టాం. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక చట్టాన్ని అనుసరించి మార్గదర్శకాలను జారీ చేశాం. సంక్షేమ పథకాలను సకాలంలో పూర్తి చేసేందుకు ఐటీ సేవలను వినియోగించి విద్యార్థులకు అందించే ఉపకారవేతనాలు ఏ నెలకానెల ఇచ్చే విధంగా చర్యలు తీసుకున్నాం. ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు ఇచ్చే ఉపకార వేతనాలను హేతుబద్ధీకరణ చేశాం. ఉపకార వేతనాలను హాస్టళ్ళ విద్యార్థులకు 33% పెంచాం. కళాశాల హాస్టళ్ళ విద్యార్థులకు 130%, డేస్కాలర్స్‌కు 150% పెంచాం. రెసిడెన్షియల్ పాఠశాలల్లో, కళాశాలల్లో రోజువారీ ఆహారపు పట్టీలను ప్రకటించి పౌష్టికాహారం అందిస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయడం ద్వారా సంక్షేమ కార్యక్రమాల అమలు మెరుగైంది. గిరిజన ప్రాంతాలకు సేవలందించే ఐటీడీఏలలో యువ ఐఏఎస్ అధికారులను నియమించి గుణాత్మకంగా పరిపాలన అందిస్తున్నాం. పేదల గృహనిర్మాణానికి అయ్యే ఖర్చులో ప్రభుత్వ సబ్సిడీ క్రింద రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షలకు పెంచాం. పట్టణ ప్రాంతాల వారికి రూ.3.5 లక్షల వరకు పెంచాం. దళిత కాలనీల్లో సిమెంటు రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు మంజూరుచేసి పేదలు నివసించే వాడల్లో మెరుగైన మౌలిక వసతులు అభివృద్ధి చేశాం.

బలహీనవర్గాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు సివిల్ సర్వీసెస్‌లో నైపుణ్యాన్ని సంపాదించేందుకు ఒక్కో విద్యార్థికి 9 నెలలపాటు రూ.10 వేలు చెల్లించడమే కాకుండా శిక్షణా సంస్థ ఫీజు కింద రూ.1.03 లక్షలు ఇస్తున్నాం. అణగారిన వర్గాలలో విదేశీ విద్యను ప్రోత్సహించేందుకు సంవత్సరానికి రూ.15 లక్షలు ఉపకార వేతనంగా అందిస్తున్నాం.

వెనుకబడిన తరగతుల సంక్షేమం

తెలుగుదేశం ఆవిర్భావం నుండి వెనుకబడిన తరగతులు పార్టీకి వెన్నెముక. బీసీల ఆర్థిక, సామాజిక, అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ విశేషంగా కృషి చేసింది. రాజకీయ రంగంలో ప్రాధాన్యత కల్పిస్తూ ఉప ముఖ్యమంత్రి లాంటి ఉన్నత పదవులు కూడా వెనుకబడిన వర్గాలకు కల్పించింది. రాజమండ్రిలో జరిగిన "జయహో బీసీ" సదస్సులో బీసీలకు కావలసిన సామాజిక, ఆర్థిక, రాజకీయ అవకాశాలను అమలుపరిచే విధివిధానాలను తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబునాయుడు ప్రకటించారు. దీనికి ముందు అన్ని బీసీ కులాలతో విడివిడిగా సదస్సులు నిర్వహించాం, వారి నుంచి అభిప్రాయాలు సేకరించాం, అన్నింటినీ క్రోడీకరించాం.

జయహో బీసీ రాజమండ్రి సభలో చేసిన ప్రకటనలకు అనుగుణంగా తెలుగుదేశం ప్రభుత్వం అనేక చర్యలను ఇప్పటికే ప్రారంభించింది. వెనుకబడిన తరగతుల సంక్షేమం కొరకు ఏర్పాటయిన ఫెడరేషన్ల స్థానంలో 29 కార్పొరేషన్లను ఏర్పాటు చేశాం. ఈ కార్పొరేషన్లకు అధ్యక్షులను నియమించి వివిధ వెనుకబడిన కులాల వారిని గౌరవించాం.

భవిష్యత్ ప్రణాళిక

- బీసీ ఉప ప్రణాళికకు చట్టబద్ధత కల్పించేందుకు గత అసెంబ్లీ సమావేశాలలో చట్టం చేశాం. వీటితోపాటుగా ఈ క్రింది ఆర్థికపరమైన, సామాజికపరమైన అంశాలను రానున్న 5 ఏళ్లలో అమలుపరుస్తాం.
- బి.సి కులాల సర్వతోముఖాభివృద్ధికి 2018 - 19 నుండి ఇటీవల ఆమోదం పొందిన "బి.సి సబ్ ప్లాన్ చట్టానికి" విధివిధానాలు రూపొందించి అమలుపరుస్తాం.
- స్వయం ఉపాధిలో భాగంగా కారు లోన్లపై 25% సబ్సిడీ ఇస్తాం (గరిష్ట యూనిట్ ధర రూ.20,00,000/-)
- బ్యాంకులతో సంబంధం లేకుండా బి.సి.లకు కార్పొరేషన్ల ద్వారా రూ. 1,00,000 వరకు ఋణాలు మంజూరు చేస్తాం.
- **MSME** పథకం క్రింద చిన్న తరహా పరిశ్రమలకు 25% సబ్సిడీతో కూడిన ఋణాలు మంజూరు చేయిస్తాం.
- ఆధునిక టెక్నాలజీతో షాపులు / షోరూమ్‌లు పెట్టుకొనే బి.సి కులాల వారికి రూ.5 లక్షల వరకు ఋణాలు మంజూరు చేయిస్తాం.

  ఉదా॥ రజకులకు ఇండస్ట్రియల్ వాషింగ్ మిషన్స్ మరియు డ్రై క్లీనింగ్ షాపులు ఏర్పాటుకు ఋణాలు.

  నాయీ బ్రాహ్మణులకు మోడరన్ సెలూన్స్/ బ్యూటీ థెరపీ క్లినిక్‌ల ఏర్పాటుకు ఋణాలు.

మీ భవిష్యత్తు నా బాధ్యత

- అలాగే ఇతర కులాల వారి వృత్తులకు సంబంధించి ఆధునిక షోరూమ్‌లు పెట్టుకునేందుకు ఋణ సదుపాయం కల్పిస్తాం.
- వివిధ కుల మరియు చేతి వృత్తులకు అత్యాధునిక శిక్షణ అందచేసి వారు స్వయంగా యూనిట్లు నెలకొల్పి, నిర్వహించుటకు తగిన ఋణ సదుపాయం ఏర్పాటు చేస్తాం.
- డోలు మరియు నాదస్వర పాఠశాలను రాజధాని అమరావతిలో కొత్తగా ఏర్పాటు చేస్తాం. ప్రస్తుతం ఉన్న సంగీత కళాశాలల్లో డోలు, నాదస్వర కోర్సులను ప్రవేశపెడతాం.
- అన్ని కుల వృత్తుల మరియు చేతి వృత్తుల వారికి అన్ని సౌకర్యాలతో వృత్తి సముదాయాలను ఏర్పాటు చేసి, నిర్వహణకు నిధులు కేటాయిస్తాం.
- నేతన్నల సంక్షేమానికి నేత బజార్లు ఏర్పాటు చేస్తాం.
- నేతన్నలకు ఉచిత ఆరోగ్య బీమా ఏర్పాటు చేస్తాం.
- ప్రతి జిల్లా నందు హ్యాండ్‌లూం పార్కులను ఏర్పాటు చేస్తాం, శిక్షణ ఇవ్వడం మరియు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం.
- వడ్డెర కార్మికుల ఉపాధి కల్పనకు జే.సి.బి / క్రషర్స్‌ను 25% సబ్సిడీ ద్వారా అందచేస్తాం.
- వివిధ పోటీ పరీక్షల శిక్షణ కోసం రాష్ట్ర స్థాయి బి.సి స్టడీ సర్కిల్‌ను అమరావతిలో ఏర్పాటు చేస్తాం.

- "విదేశీ విద్యాదరణ" పథకాన్ని రూ.15 లక్షలకు పెంచుతాం.
- భగీరథ జయంతిని(ఉప్పర/ సగరులకు సంబంధించి) రాష్ట్ర పండుగగా నిర్వహిస్తాం.
- వెనుకబడిన తరగతుల వసతి గృహాలకు నూతన భవనాలను నిర్మాణం చేస్తాం.
- ప్రతి మండల కేంద్రంలో రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తాం.
- రాజధాని నగరంలో మహాత్మా జ్యోతిరావుపూలె స్మారక భవనం, స్మృతివనం నిర్మిస్తాం.
- కులం పేరుతో వెనుకబడిన తరగతులకు చెందిన వారిని దూషించడాన్ని నిషేధిస్తాం.
- కళింగ కోమట్లకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం.
- నేతన్నలకు ఉచిత ఆరోగ్య బీమా ఏర్పాటు చేస్తాం.
- సామాజిక హోదా మార్పుకోసం వివిధ సామాజికవర్గాల నుంచి అందిన ప్రతిపాదనలను సానుకూలంగా పరిష్కరిస్తాం.

కాపుల సంక్షేమం- మాట నిలబెట్టుకున్నాం

రూ.3 వేల కోట్ల పైచిలుకు బడ్జెట్ కేటాయించి, కాపు కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసి, 2,11,099 మంది లబ్ధిదారులకు స్వయం ఉపాధి యూనిట్ల స్థాపన నిమిత్తం రూ.1441.75 కోట్లు సబ్సిడీని మంజూరు చేసింది. బ్యాంకు రుణంతో కలిపి రూ.2,918 కోట్లు మంజూరు చేశాం.

కాపు సామాజిక వర్గానికి గతంలో కంటే మెరుగైన రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తామని కాపు రిజర్వేషన్ల విషయమై ప్రత్యేక కమిషన్‌ను నియమించి నిర్ణీత కాల వ్యవధిలో బీసీలకు నష్టం కలగకుండా సమస్యను పరిష్కరిస్తామని 2014 మేనిఫెస్టోలో చెప్పాం. మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగానే ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటుచేసి బీసీలలో చేర్చేందుకు చట్టం చేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తూ నివేదిక పంపించాం. కానీ, కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంపిన ప్రతిపాదనను వివరణల పేరుతో జాప్యం చేస్తూ వచ్చింది.

ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థికంగా వెనుకబడిన (ఈడబ్ల్యుఎస్) వారికి కేటాయించిన 10% రిజర్వేషన్లలో 5 శాతాన్ని విద్య, ఉద్యోగ రంగాల్లో కాపులకు కేటాయించి తెలుగుదేశంపార్టీకి కాపుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని నిరూపించింది. అదేవిధంగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌తో కలిపి రూ. 4,200 కోట్ల పైచిలుకు బడ్జెట్ కేటాయించి, కాపు కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసి, 2,11,099 మంది లబ్ధిదారులకు రూ. 1441.75 కోట్లు సబ్సిడీని మంజూరు చేశాం. బ్యాంకు రుణంతో కలిపి రూ.2,918 కోట్లు మంజూరు చేశాం. స్వయం ఉపాధికి పెద్దఎత్తున ప్రోత్సహించాం.

"విదేశీ విద్యా దీవెన" : కింద విదేశాలలో చదువుకునేందుకు రూ.10 లక్షలు చొప్పున 1892 మందికి రూ. 207 కోట్లు మంజూరు చేశాం. ఇందులో 1,282 మంది విద్యార్థులకు రూ.117 కోట్లు విడుదల చేశాం.

విద్యోన్నతి పథకము : దీని క్రింద ఇంతవరకు 5,708 మంది అభ్యర్థులకు వివిధ సంస్థలలో శిక్షణ ఇచ్చి రూ.28.63 కోట్లు ఖర్చు చేశాం. నైపుణ్య అభివృద్ధి పథకము ద్వారా ఇంతవరకు 39,739 మంది లబ్ధిదారులకుశిక్షణ ఇచ్చి రూ. 28.73 కోట్లు ఖర్చు చేశాం.

సబ్సిడీపై కారు లోన్లు: స్వయం ఉపాధి క్రింద కాపు డ్రైవర్లకు శిక్షణ ఇచ్చి 284 మంది లబ్ధి దారులకు రూ.2.76 కోట్లు సబ్సిడీగానూ, బ్యాంకు రుణంతో కలిపి రూ.21.30 కోట్లు కార్ల రుణాల కింద అందజేశాం. ఎం.ఎస్.ఎం.ఈ. పథకం ద్వారా 266 గ్రూపులకు యూనిట్ల స్థాపన నిమిత్తం రూ.26.60 కోట్లు సబ్సిడీ అందించి, రూ.66.50 కోట్లు ఋణం మంజూరు చేశాం.

13 జిల్లాల ప్రధాన కేంద్రాలలో కాపు భవనముల నిర్మాణము చేపట్టాం. ఒక్కొక్క కాపు భవనమునకు రూ.2 కోట్ల చొప్పున రూ.26 కోట్లు మంజూరు చేశాం. నియోజకవర్గ స్థాయిలో వివాహాది శుభకార్యములు, సామాజిక కార్యక్రమములు నిర్వహించుకొనుటకు మరో 485 మినీ కాపు భవనముల నిర్మాణానికి రూ.145.15 కోట్ల నిధులు మంజూరు చేశాం.

కాపుల సంక్షేమం - భవిష్యత్ ప్రణాళిక

- రాబోయే 5 ఏళ్ళలో (2019-24) కాపులకు ప్రకటించిన 5% రిజర్వేషను విధానం ప్రకారం విద్య, ఉద్యోగ రంగాలలో అమలు జరిపి కాపుల సంక్షేమానికి పాటుపడతాం.
- రానున్న అయిదేళ్లలో కాపుల సంక్షేమానికి రూ.6 వేల కోట్లు కేటాయిస్తాం. నిర్మాణంలో వున్న కాపు భవనాలన్నింటినీ పూర్తి చేస్తాం.
- కాపు యువత, మహిళల నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తాం.

మీ భవిష్యత్తు నా బాధ్యత

పేదలకు చేరువగా విదేశీ విద్య

ఎస్సీ, ఎస్టీ సంక్షేమం-భవిష్యత్ ప్రణాళిక

- గత ఎన్నికల సమయంలో చెప్పిన హామీలు అన్నీ నెరవేర్చడంలో 100% కృతకృత్యులైనాము. ఇంకా మరెన్నో సంక్షేమ, ప్రజా ప్రయోజనకర పథకాలు అమలుపరిచేందుకు తెలుగుదేశంపార్టీ కృషి చేస్తున్నది.
- 2013 అమలులోకి వచ్చిన ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులలో ఎస్సీ, ఎస్టీల సమగ్రాభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేశాం. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్ళకుండా నూటికి నూరు శాతం నిధులు ఎస్సీ, ఎస్టీలకే ఖర్చు చేశాం. వాటి ద్వారా ఎస్సీ, ఎస్టీల జీవన ప్రమాణ స్థాయి, అభివృద్ధి, దళితవాడలలో మౌలిక వసతుల ఏర్పాటు చేశాం. ఇప్పుడున్న చట్టం ప్రకారం అత్యంత ఉపయోగకరమైన ఈ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ యొక్క నిర్దేశిత గడువు 2023 వరకే వున్నది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కాల పరిమితి మరొక 10 సం॥లు అనగా 2033 వరకు పొడిగిస్తాము. ఎస్సీ, ఎస్టీలలో చివరి వ్యక్తి వరకు అభివృద్ధిని సాధించే వరకు దీనిని కొనసాగిస్తాం.
- ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్. అంబేద్కర్ స్మృతివనం 125 అడుగుల విగ్రహం, 20 ఎకరాల స్థలం, 100 కోట్ల నిధులతో నిర్మాణంలో ఉన్న డా॥ బి.ఆర్.అంబేద్కర్ స్మృతివనాన్ని 2020 ఏప్రిల్ 14వ తేదీ నాటికి పూర్తిచేసి ఆ మహనీయుని స్మృతివనాన్ని జాతికి అంకితం చేయడం జరుగుతుంది.
- డా॥ బాబూజగ్జీవన్‌రామ్ స్మృతివనం, స్మారక నిర్మాణాన్ని 24 నెలల్లో పూర్తి చేయడం జరుగుతుంది. అలాగే మన రాష్ట్ర మొదటి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య పుట్టిన రోజును ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం, ఆయన నివసించిన ప్రాంతంలో స్మారక భవనాన్ని నిర్మించడం జరుగుతుంది.

- ఎస్సీ, ఎస్టీలకు భూమి కొనుగోలు పథకం సమర్థవంతంగా నిర్వహించడం, సాధ్యమైనంత ఎక్కువ మంది లబ్ధిదారులకు భూ పంపిణీ చేయడం జరుగుతుంది. అంతేగాక గతంలో భూములు తీసుకున్న వారిలో ఎవరి భూమి అయినా సాగుకు అనుకూలంగా లేకపోతే వారి భూములు సాగుకు అనుకూలంగా మార్చడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.
- డా॥ బి.ఆర్. అంబేద్కర్ పిలుపునకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీలను ఉన్నత విద్యావంతులను చేయటానికి కేజీ టు పీజీ వరకు ఎస్సీ, ఎస్టీలకు ఉచిత ఉపయోగకర విద్యను అందిస్తాం. రెసిడెన్షియల్ విద్యా వ్యవస్థ రూపశిల్పి స్వర్గీయ నందమూరి తారక రాముడు ఏయే ఆశయాలతో
ఆ యొక్క వ్యవస్థను స్థాపించారో, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సమగ్ర అభ్యున్నతి కొరకు స్థాపించబడిన రెసిడెన్షియల్ స్కూల్స్ ఇప్పటికే 188 నడుస్తుండగా, 15 నిర్మాణంలో ఉన్నాయి. 45 నూతన రెసిడెన్షియల్ పాఠశాలలు ఆమోదం పొంది యుండగా ఇవికాక ఇంకా 100 రెసిడెన్షియల్ పాఠశాలలు స్థాపించడం జరుగుతుంది.
- గ్రామాల్లో ఉద్యాన పంటలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి తద్వారా ఎస్సీ, ఎస్టీలకు జీవన భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవడం, ఉద్యాన పంటలు పండించడానికి ఎస్సీ, ఎస్టీలకు ఆర్థిక తోడ్పాటు అందించడం జరుగుతుంది.
- ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి మార్గాలు ఏర్పాటు చేయడంలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుచేసి స్కిల్‌డెవలప్‌మెంట్ కార్యక్రమాల ద్వారా వారికి స్థానికంగానే ఉపాధి కల్పించడం జరుగుతుంది.
- ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలవుతున్న వివిధ పథకాలకు అదనంగా ఇంకా మరెన్నో నూతన పథకాలు రూపొందించడం జరుగుతుంది. అవసరం ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పథకాలు అమలుపరచి ఎస్సీ కుటుంబాలు ఆర్థిక పరిపుష్టి పొందేలా చేయడం జరుగుతుంది.
- అంబేద్కర్ విదేశీ విద్యాదీవెన ఆదాయ పరిమితిని రూ. 2 లక్షల నుంచి రూ. 6లక్షలకు పెంచాం. స్కాలర్‌షిప్ రూ. 5లక్షల నుంచి రూ. 20 లక్షలకు పెంచాం. వందలాది ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల విదేశీ విద్యను ప్రోత్సహిస్తున్నాం. రానున్న రోజుల్లో ఆదాయ పరిమితి పెంచి, విదేశీ విద్యకు ఉపకార వేతనం రూ.20 లక్షలకు పెంచడం జరుగుతుంది.

- డా॥ బి.ఆర్.అంబేద్కర్ స్టడీ సర్కిల్స్ ఇప్పటికే 6 జిల్లాలలో ఏర్పాటు చేయడం జరిగింది. మిగిలిన 7 జిల్లాలలో అంటే ప్రతి జిల్లాకు ఒక డా॥ బి.ఆర్.అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేస్తాం.
- ప్రతి జిల్లా కేంద్రంలో డా॥ బి.ఆర్.అంబేద్కర్ గ్రంథాలయాలు స్థాపించడం జరుగుతుంది.
- ఎస్సీ, ఎస్టీ కమిషన్ రెండుగా విభజించి అనగా ఎస్సీ కమిషన్‌గా,
ఎస్టీ కమిషన్‌గా ఏర్పాటు చేసి ఆయా వర్గాల వారికి సత్వర న్యాయం జరిగేలా చూస్తాం.
- ఆదివాసీల అభివృద్ధికి స్త్రీనిధి తరహాలో ఆదివాసీ బ్యాంకు ఏర్పాటు చేస్తాం. అన్ని ఎస్.టి. బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేస్తాం. ఆదివాసీలకు ఫారెస్ట్ రైట్ యాక్ట్ కింద వచ్చిన భూమిని రికార్డ్ ఆఫ్ రైట్స్ ద్వారా క్రమబద్ధీకరణ చేస్తాం.
- గిరిజనులకు లభించే వివిధ ప్రభుత్వ పథకాలు ఎటువంటి అవకతవకలు లేకుండా ఐటిడిఎ యంత్రాంగాన్ని పటిష్ట పరుస్తాం.
- ఏజెన్సీ చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తాం. గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్‌ను అభివృద్ధి చేసి, ఆదివాసీలను భాగస్వాములను చేస్తాం.

మీ భవిష్యత్తు
నా బాధ్యత

మాదిగల సంక్షేమానికి పెద్దపీట

- జనాభా దామాషా ప్రకారం మాదిగల సర్వతోముఖాభివృద్ధికి చిత్తశుద్ధిలో కృషి చేస్తాం. మాదిగల సంక్షేమం మెరుగుగా అమలుపరచేందుకు లిడ్‌క్యాప్‌ను సాంఘిక సంక్షేమ పరిధిలోకి తీసుకొచ్చాం.
- జనాభా దామాషా ప్రకారం మాదిగ అభ్యున్నతి కొరకు నిధులు మంజూరు చేస్తాం. ప్రతి జిల్లాలో డా॥ బాబూజగ్జీవన్‌రాం భవనాలు నిర్మిస్తాం. (జీవోఎంఎస్ నెం.65)
- మాదిగల సంక్షేమం కోసం ప్రత్యేకంగా "జగ్జీవన్‌రాం కార్పొరేషన్" ఏర్పాటు చేస్తాం

అగ్ర వర్ణ పేదల సంక్షేమం

సమాజంలోని అన్ని పేదవర్గాల సంక్షేమాన్ని, అభివృద్ధిని తెలుగుదేశం పార్టీ కాంక్షిస్తుంది. సమసమాజ నిర్మాణం, ఆర్థిక, సామాజిక అంతరాలు తగ్గించడం తెలుగుదేశం లక్ష్యం. అందులో భాగంగా తరతరాలుగా నిర్లక్ష్యానికి గురైన ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలతోపాటు మైనారిటీ, కాపు వర్గాల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నది. అగ్రవర్ణాలలో కూడా పేదరికంలో ఉన్న కుటుంబాల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈబీసీ కార్పొరేషన్‌ను తొలిసారిగా స్థాపించింది. ఈ కార్పొరేషన్ ద్వారా అగ్రవర్ణాలలోని పేదలకు ఆర్థిక సాయం అందించేందుకు కృషి చేస్తోంది.

భవిష్యత్ ప్రణాళిక

- విద్యారంగంలో ఈ పేద కుటుంబాలను ఆదుకునేందుకు హాస్టళ్లు, ఫీజు రీయంబర్స్‌మెంటు, గృహనిర్మాణం మొదలైన అన్ని సంక్షేమ పథకాల్లో భాగస్వామ్యం కల్పిస్తున్నాం. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 5% రిజర్వేషన్ కూడా వారి సంక్షేమానికి వినియోగిస్తాం. ప్రభుత్వరంగ సంస్థల్లోని విద్య, ఉద్యోగవకాశాలు కల్పిస్తాం.
- ప్రైవేటు దేవాలయాలో అర్చకులకు కూడా చంద్రన్న బీమా వర్తింప చేస్తాం. బ్రాహ్మణ కార్పొరేషన్‌కు నిధులు రెట్టింపు చేస్తాం.
- కమ్మ, రెడ్డి, తదితర అగ్రకులాల పేదల చదువులకు, స్వయం ఉపాధికి చేయూత అందిస్తాం.

ముస్లిం మైనారిటీల సంక్షేమం - భవిష్యత్ ప్రణాళిక

- తెలుగుదేశంపార్టీ నిజమైన సెక్యులరిజానికి ప్రతీక. భారత రాజ్యాంగం ప్రకారం మతాలకు, ప్రాంతాలకు అతీతంగా తెలుగుదేశం పార్టీ వ్యవహరిస్తుంది. మైనారిటీ సోదరులకు పూర్తి భద్రత కల్పించి స్వేచ్ఛాయుత వాతావరణంలో మైనార్టీల ఎదుగుదలకు సహకరిస్తుంది.
- త్రిపుల్ తలాక్ విషయంలో ముస్లిం సోదరుల మనోభావాలను గౌరవిస్తాం. మైనారిటీలు ఎక్కువగా ఉన్నచోట ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉర్దూ మీడియం పాఠశాలలను స్థాపించి మైనారిటీ విద్యను ప్రోత్సహిస్తోంది.
- ఖాళీగా ఉన్న ఉర్దూ టీచర్ల పోస్టులను ప్రత్యేక రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేస్తుంది. అవసరమైనచోట మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తుంది.
- ఇమామ్‌లకు, మౌజన్‌లకు అందిస్తున్న పారితోషికం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో వేసే విధంగా చర్యలు తీసుకుంటాం. వక్ఫ్ ఆస్తులు కాపాడి, వాటి మీద ఆదాయాన్ని పెంచి వక్ఫ్ ఆశయాలను అమలు చేస్తాం.
- ఉర్దూను 2వ భాషగా పకడ్బందీగా అమలు చేస్తాం.

క్రిస్టియన్ మైనారిటీల సంక్షేమం - భవిష్యత్ ప్రణాళిక

- క్రైస్తవుల చర్చిలపై, మత బోధకులపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం.
- ప్రతి జిల్లాలో ఒక క్రైస్తవ భవనం నిర్మిస్తాం.
- జెరూసలేం యాత్రకు బడ్జెట్ పెంచుతాం.
- ప్రభుత్వ భూములను స్మశాన స్థలాలను కేటాయిస్తాం.
- దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించి, కేంద్రంపై ఒత్తిడి తీసుకుని వచ్చి న్యాయం చేస్తాం.
- క్రిస్టియన్ మైనారిటీకి కేటాయించిన నిధులు క్రైస్తవ మైనారిటీ సంక్షేమం కొరకు మాత్రమే వినియోగిస్తాం.
- ఇప్పటివరకు ఉన్నటువంటి అన్ని రకాలైన చర్చి స్థలాలకు యాజమాన్య హక్కులు కల్పిస్తాం.

విభిన్న ప్రతిభావంతులకు త్రిచక్ర వాహనాల పంపిణీ

వికలాంగుల సంక్షేమం- భవిష్యత్ ప్రణాళిక

- 2016లో ప్రభుత్వం చేపట్టిన దివ్యాంగుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తాం. 3 చక్రాల సైకిల్ స్థానంలో విభిన్న ప్రతిభావంతులందరికీ 3 చక్రాల మోటరైజ్డ్ వెహికల్స్ అందిస్తాం.
- ఏపీఎస్ఆర్టీసి లో వోల్వో, డీలక్స్ బస్సులలో కూడా రాయితీలు కల్పిస్తాం. అర్హులైన విభిన్న ప్రతిభావంతులందరికీ గృహవసతి కల్పిస్తాం. పరిశ్రమల ఏర్పాటుకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తాం.
- ఆర్టీసీలో ప్రయాణం చేయడానికి ఉచిత బస్‌పాస్ అందిస్తాం. విభిన్న ప్రతిభావంతులకు ఉద్యోగ అర్హత సంపాదించుకొనుటకు నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ ఇప్పిస్తాం.

మానసిక వికలాంగుల సంక్షేమం - భవిష్యత్ ప్రణాళిక

- సమాజానికి తాము దూరమయ్యామనే వేదన మానసిక వ్యాధిగ్రస్తుల్లో ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారి కుటుంబాల్లో ఉన్న నైరాశ్యాన్ని దూరం చేసే చర్యలు చేపట్టాలని టీడీపీ ప్రభుత్వ ఆలోచన. వారి దీన పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఇటువంటి వర్గాల వారికి నెలకు రూ.3000/- పింఛను అందజేస్తాం.
- మానసిక వికలాంగుల కోసం కేటాయించిన నిధులు సరైన రీతిలో ఖర్చు చేసేలా తగు విధానాన్ని అమలు చేయాలన్నది టీడీపీ ప్రభుత్వ ఆలోచన. తమను సమాజం దూరంగా ఉంచిందనే భావనను వారిలో కల్గనీయకుండా ఉండేలా చర్యలు తీసుకోవడంలో భాగంగా "మానసిక వికలాంగుల పట్ల ఆదరణ" ఒక పాఠ్యాంశంగా చేరుస్తాం.

గ్రామీణాభివృద్ధి - మౌలిక సదుపాయాలు

రాష్ట్ర విభజన తరువాత ఆంధ్రప్రదేశ్‌లో 71% గ్రామీణ ప్రాంతాలు, 29% పట్టణ ప్రాంతాలుగా ఉన్నాయి. గ్రామీణాభివృద్ధి కోసం గత 5 ఏళ్లుగా వివిధ శాఖలను అనుసంధానించి (కన్వర్జెన్స్) మౌలిక సదుపాయాల ఏర్పాటుకు వినూత్న ప్రక్రియను చేపట్టాం. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని 24 ప్రభుత్వ శాఖల కార్యక్రమాలతో అనుసంధానించి గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించాం.

24,844 కి.మీ సీసీ రోడ్లు, 35.64 లక్షల మరుగుదొడ్లు

విభజనకు ముందు రాష్ట్రంలో కేవలం 24,844 కి.మీ. సీసీ రహదారులుండగా, గత 5 ఏళ్లలోనే 24 వేల కి.మీ. సీసీ రోడ్లను నిర్మించడం జరిగింది. 2,866 ఆవాస ప్రాంతాలకు బీటీ రహదారి సౌకర్యం ఏర్పాటైంది. సంప్రదాయ వీధి దీపాల స్థానంలో 27.5 లక్షల ఎల్ఈడీ వీధి దీపాలను అమర్చి దేశంలో మొదటి స్థానంలో నిలిచాం. మరుగుదొడ్ల నిర్మాణంలో కూడా రాష్ట్రం విశేష కృషి చేసింది. గత 5 ఏళ్లుగా 35,64,000 మరుగుదొడ్లను స్వచ్ఛభారత్ సాయంతో నిర్మించి 07.07.2018 నాటికి మలవిసర్జన రహిత రాష్ట్రంగా ప్రకటించుకున్నాం. 2,071 పంచాయతీ భవనాలను నిర్మించాం. 15,36,000 ఇంకుడుగుంతలను ఏర్పాటు చేశారు. 8,40,000 పంట కుంటలను నిర్మించాం. 5,500 అంగన్‌వాడీ భవనాలను నిర్మించాం.

మీ భవిష్యత్తు నా బాధ్యత

గ్రామీణాభివృద్ధి-భవిష్యత్ ప్రణాళిక

- 2020 నాటికి ప్రతి మనిషికి 70 లీటర్ల చొప్పున రక్షిత మంచినీటిని సరఫరా చేయడం మా ప్రభుత్వ లక్ష్యం. అందుకుగాను 'జలధార' అనే పథకాన్ని అమలు చేసి అన్ని గ్రామాలకు రక్షిత మంచినీటిని సరఫరా చేస్తాం. ఇది అమలు చేసేందుకు "గ్రామీణ మంచినీటి సరఫరా కార్పొరేషన్"ను ఏర్పాటు చేశాం. ఇంకా పూర్తి చేయవలసిన అంతర్గత రహదారులను సిమెంటు, కాంక్రీట్ రహదారులుగా మారుస్తాం.
- బీటీ రోడ్డు సౌకర్యం లేని గ్రామాలకు బీటీ రహదారి సౌకర్యం కల్పిస్తాం. అన్ని గ్రామ పంచాయతీల్లో చెత్త నుండి సంపద తయారుచేసే కేంద్రాలను నిర్మించి ఘన, ద్రవ, వ్యర్థ పదార్థాల నిర్వహణను చేపడతాం. 2 వేల పైన జనాభా కల అన్ని ఆవాస ప్రాంతాల్లో భూగర్భ మురుగునీటిపారుదల సౌకర్యం ఏర్పాటు చేస్తాం. అన్ని గ్రామ పంచాయతీల్లో అంగన్‌వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మిస్తాం. అన్ని ప్రభుత్వ జిల్లాపరిషత్ పాఠశాలలకు ప్రహరీగోడలు నిర్మించి ఆట స్థలాలు, మరుగుదొడ్లు సౌకర్యాలు కల్పిస్తాం.

పట్టణాభివృద్ధి - నాణ్యమైన నగర జీవనం

రూ. 68వేల కోట్లతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 110 పట్టణ స్థానిక సంస్థలున్నాయి. వివిధ ప్రభుత్వ పథకాల నిధులను కన్వర్జెన్స్ విధానంలో వినియోగించి రూ.68 వేల కోట్ల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పట్టణ ప్రాంతాల్లో అమలు చేశాం. వీటిలో అమృత నగరాలు పథకం కింద రూ.3,700 కోట్లు, స్మార్ట్ సిటీ అభివృద్ధి పథకం కింద రూ.7 వేల కోట్లు, పట్టణ ప్రాంతాల్లో పేదల గృహ నిర్మాణం కోసం రూ.38 వేల కోట్లు, మౌలిక సదుపాయాల నిమిత్తం రూ.6 వేల కోట్లు, తాగునీటి సరఫరా కోసం రూ.5,200 కోట్లు, దళితవాడల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం రూ.2,200 కోట్లు, వివిధ పట్టణాల్లో మురుగునీరు, తాగునీటి అభివృద్ధి కోసం రూ.3 వేల కోట్లు ఖర్చు చేశాం. పట్టణ ప్రాంతాల్లో వచ్చే వ్యర్థ పదార్థాల నిర్వహణ కొరకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాం.

మున్సిపల్ పాఠశాలలన్నీ ఆంగ్ల మాధ్యమానికి మార్చి 594 డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, 500 మున్సిపల్ పాఠశాలల్లో ఏర్పాటు చేశాం. దీర్ఘకాలంగా స్వాధీనంలో ఉండి భవనాలు నిర్మించుకున్న పేదల నిర్మాణాలను రెగ్యులరైజ్ చేశాం.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విభజన నాటికి 29% జనాభా పట్టణాలలో నివసిస్తున్నది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అమరావతి కేంద్రంగా రాజధాని ఏర్పడడం వల్ల మరికొన్ని అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు ఏర్పాటు చేయడం వల్ల పట్టణాల జనాభా పెరుగుతోంది. పెరుగుతున్న పట్టణ జనాభా అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు పట్టణాభివృద్ధి శాఖ కృషి చేస్తుంది.

పట్టణాభివృద్ధి - భవిష్యత్ ప్రణాళిక

- పట్టణాలలో ఉండే గృహాలన్నింటికీ సంతృప్త స్థాయిలో మంచినీటి సరఫరా ఏర్పాటు చేస్తాం.
- ప్రధానమైన రోడ్లన్నింటినీ స్మార్ట్ రోడ్లుగా, ఫుట్‌పాత్‌లు, ఇతర వసతులు అభివృద్ధి చేస్తాం.
- వర్షపు నీరు బయటకు పోయేందుకు అవసరమైన వరద నీటి కాలువలు అన్నింటినీ 100% పూర్తి చేస్తాం.
- మురుగునీటిని సిద్ధం చేసే కేంద్రాలు (ఎస్‌టిపి) ఏర్పాటు చేస్తాం. గృహాల నుండి వచ్చే చెత్త పదార్థాలను వారి ఇంటి వద్దనే తీసుకునే యంత్రాంగాన్ని, వ్యర్థ పదార్థాలను శుభ్రపరిచే వ్యవస్థలను ఏర్పాటు చేస్తాం.
- పట్టణ ప్రాంతాలలో పచ్చదనాన్ని పెంపొందించే విధంగా పార్కులను అభివృద్ధి చేయడం, స్మశాన వాటికలను, ఇతర బహిరంగ ప్రదేశాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపడతాం.
- పట్టణాల్లోని పేదలందరికీ గృహవసతి కల్పిస్తాం. మున్సిపల్ సేవలన్నింటినీ ఆన్‌లైన్ విధానంలో ప్రజలకు అందుబాటులోకి తెస్తాం. పట్టణాల్లో ఉండే స్ట్రీట్ వెండర్స్ (తోపుడు బండ్లు, వీధి వ్యాపారుల) సంక్షేమానికి కృషి చేస్తాం.
- పట్టణాలలో నివసించే ఆటోడ్రైవర్లు, హమాలీలు తదితర అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం ఇప్పటికే 216 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేశాం. అన్న క్యాంటీన్లను మరింత విస్తృతపరచి అన్ని పట్టణాల్లో, అసంఘటిత కార్మికులు పనిచేసే ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తాం.

గృహనిర్మాణం

రూ.80 వేల కోట్లతో 30 లక్షల ఇళ్ళ నిర్మాణం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పాలనలో నిరుపేద సామాన్యులకు కూడా అత్యంత ఆధునిక, సౌకర్యవంతమైన పక్కా ఇళ్లు సొంతం అవుతున్నాయి. మొత్తం మీద సుమారు రూ. 80వేల కోట్లతో 30 లక్షల మందికి ఎన్‌టిఆర్ గృహాలు నిర్మించడం జరుగుతోంది. ఇప్పటికి 12 లక్షల ఇళ్లు పూర్తిచేసి సామూహిక గృహ ప్రారంభోత్సవాలను 2 దఫాలుగా నిర్వహించాం.

5 ఏళ్ళ కాలంలో గ్రామీణ గృహ నిర్మాణశాఖ ద్వారా 13 లక్షల ఇళ్ళను మంజూరు చేశాం. అంతకుముందు మంజూరై అర్థాంతరంగా ఆగిపోయిన 4.40 లక్షల ఇళ్లను పూర్తి చేయడానికి ఒక్కో ఇంటికి అదనంగా రూ. 25 వేలు కేటాయిస్తున్నాం. పట్టణాల్లో, నగరాల్లో నివసించే పేదల కోసం టిడ్కో సంస్థ ద్వారా అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో బహుళ అంతస్తుల భవనాలను నిర్మిస్తున్నాము. రాష్ట్రంలో పారిశుధ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని అన్ని ఇళ్లకు మరుగుదొడ్డి సౌకర్యం ఉండేలా చర్యలు చేపట్టి రాష్ట్రాన్ని బహిరంగ మల విసర్జన రహిత ప్రాంతంగా (ఓడీఎఫ్) ప్రకటించాం. గత 5 సంవత్సరాలలో 42.73 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించి రాష్ట్రం మొత్తాన్ని ఓడీఎఫ్ రాష్ట్రంగా ప్రకటించాం. ప్రస్తుతం ఓడీఎఫ్ ప్లస్ దిశగా చర్యలు చేపట్టాం.

భవిష్యత్ ప్రణాళిక

- గ్రామీణ ప్రాంతాల్లో సుమారు 10 లక్షల మంది అర్హులైన లబ్ధిదారులందరికీ ఇంటి స్థలాలు కేటాయించి గృహవసతి కల్పిస్తాం. ఇంటి స్థలాల భూసేకరణ కోసం 2019-20 సంవత్సరానికి రూ.500 కోట్ల బడ్జెట్‌కు ఇప్పటికే ఆమోదం తెలిపాం.
- రానున్న అయిదేళ్లలో అవసరం మేరకు అదనపు నిధులు కేటాయించి ఇళ్ల స్థలాలు అవసరమైన లబ్ధిదారులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి గృహనిర్మాణం చేపడతాం.
- పట్టణ ప్రాంతాల్లోని లబ్ధిదారులను గుర్తించి ఇప్పుడు చేపడుతున్న ఎన్‌టిఆర్ పట్టణ గృహనిర్మాణ పథకాన్ని కొనసాగిస్తూ పట్టణ ప్రాంతాల్లో కూడా అర్హులైన పేదలందరికీ గృహవసతి కల్పిస్తాం.
- పట్టణ ప్రాంతాలలో గృహవసతి లేనివారు 10 లక్షల మంది ఉంటారని అంచనా. గ్రామాలలో, పట్టణాలలో ప్రతి కుటుంబానికి శాశ్వత గృహాలు ఉండాలనేది తెలుగుదేశం పార్టీ సంకల్పం.
- పట్టణ ప్రాంతాల్లో గృహనిర్మాణంతోపాటు అవసరమైన రోడ్లు, మంచినీరు, డ్రైనేజి, పార్కులు, స్కూళ్లు తదితర మౌలిక వసతులన్నీ ఏర్పాటుచేసి, ప్రైవేటు రంగంలో నిర్మింపబడే "గేటెడ్ కమ్యూనిటీ" తరహాలో పేదలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం.

మీ భవిష్యత్తు నా బాధ్యత

12 లక్షల ఇళ్ళ నిర్మాణం పూర్తి

పరిశ్రమల స్థాపన - ఉపాధి కల్పన

విభజన నష్టాలను అధిగమిస్తున్నాం

విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో కనీస మౌలిక సదుపాయాలు లేవు. పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్రం ఆమడదూరంలో ఉంది. తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో ఉన్న ఏపీ కోలుకోవాలంటే అది పారిశ్రామిక వృద్ధితోనే సాధ్యమని భావించారు ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు. ప్రణాళికాబద్ధంగా తీసుకున్న చర్యల కారణంగా నేడు ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ హబ్‌గా మారింది. విశాఖలో వరుసగా 3 భాగస్వామ్య సదస్సులు నిర్వహించి ఎం.ఓ.యులు చేసుకోవడం ద్వారా పారిశ్రామిక వేత్తల దృష్టి ఆంధ్రప్రదేశ్ వైపు మళ్ళింది. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల్లో యువతకు ఉపాధి కల్పించడమనేది అగ్ర భాగంలో ఉంది. నిరుద్యోగ యువత ప్రయోజనం కోసం పెద్ద ఎత్తున నైపుణ్యాల శిక్షణా కార్యక్రమాలను చేపట్టాం.

వ్యాపార అనుకూలమైన విధానాలు

2014 మేనిఫెస్టోలో పారిశ్రామిక రంగాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు వినూత్నమైన పారిశ్రామిక విధానాన్ని ప్రవేశ పెడతామన్న మాట నిలబెట్టుకున్నాం. దళితులకు, మహిళలకు, వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తామని, అనుమతుల విధానాన్ని సరళీకరించి 30 రోజుల్లో అన్ని అనుమతులు మంజూరు చేసే విధానాన్ని ప్రకటించాం. పరిశ్రమల స్థాపనను వికేంద్రీకరించి రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో పరిశ్రమలు వచ్చేందుకు కృషి చేస్తామని ప్రకటించాం. వివిధ రకాల పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా ఉండేందుకు 9 ప్రత్యేక పారిశ్రామిక విధానాలను ప్రకటించాం. వాటన్నింటినీ నెరవేర్చాం. మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సింగిల్ డెస్క్ పోర్టల్ ఏర్పాటుచేసి 21 రోజుల్లో అన్ని శాఖల అనుమతులు వచ్చే వ్యవస్థను ప్రవేశపెట్టాం. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు, వ్యాపార కార్యకలాపాలు నిర్వహించేందుకు పరిపాలనా సంస్కరణలు చేపట్టాం. మూడేళ్ళలో వరుసగా రెండేళ్ళు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో (సులభతర వ్యాపార ప్రణాళికల అమలులో) దేశంలో నెంబర్ 1 ర్యాంకు సాధించాం. సింగిల్ విండో ద్వారా 21 రోజుల్లోనే 97% అనుమతులు పొందేలా చేశాం. గ్లోబల్ కాంపిటీటివ్ ఇండెక్స్‌లో భారతదేశానికి 58వ స్థానం లభించగా, ఆంధ్రప్రదేశ్ 48వ స్థానంలో ఉండటం ఐదేళ్ళ తెలుగుదేశం ప్రభుత్వం విజయం.

పెట్టుబడుల ఆకర్షణ, సత్ఫలితాలు - ఉపాధి కల్పన

గత 5 ఏళ్లుగా రాష్ట్రంలో చేపట్టిన సరళీకృత పారిశ్రామిక విధానాలు మంచి ఫలితాలిచ్చాయి. విశాఖలో పెట్టుబడుల సదస్సులు వరుసగా మూడేళ్ళు నిర్వహించి, వివిధ దేశాలలో ప్రభుత్వ యంత్రాంగం పర్యటించి, పెట్టుబడులకు అనువైన ప్రాంతంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రపంచ దేశాల్లో గుర్తింపు తెచ్చాం. దీనివల్ల రాష్ట్రంలో రూ. 15.48 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు 2,600 భారీ మెగా ప్రాజెక్టులు ముందుకు వచ్చాయి.
గత 5 ఏళ్లుగా రాష్ట్రంలో 7.7 లక్షల మందికి వివిధ ప్రాజెక్టుల ద్వారా ఉపాధిని కల్పించాం. ఆటోమొబైల్ రంగం, ఎలక్ట్రానిక్ రంగాలకు రాష్ట్రంలో బలమైన పునాదులు పడ్డాయి.

మీ భవిష్యత్తు నా బాధ్యత

30 లక్షల ఉద్యోగాల కల్పన

రూ. 15 లక్షల కోట్ల పెట్టుబడులు - 30 లక్షల ఉద్యోగాల కల్పన

ఇప్పటివరకు చేసుకున్న అవగాహనా ఒప్పందాల ప్రకారం చేపట్టిన పరిశ్రమల నిర్మాణపు పనులు వివిధ దశల్లో ఉన్నాయి. ఈ నిర్మాణాలు పూర్తయినట్లయితే 32 లక్షల ఉద్యోగావకాశాలు కలుగుతాయి. ఆక్వా కల్చర్, సీ ఫుడ్, డెయిరీ ఉత్పత్తులు, పాల ఉత్పత్తులు, రెడీమేడ్ దుస్తులు, మందులు మొదలైన రంగాలలో ఎగుమతులు పెరిగాయి. ఎలక్ట్రానిక్స్ మరియు ఎలక్ట్రికల్ పరికరాలు, ఆటోమొబైల్ పరికరాలు, మొబైల్ టెలిఫోన్లు తదితర ఉత్పత్తులు రాష్ట్రంలో తయారు చేసేందుకు అనువైన వాతావరణాన్ని ప్రభుత్వం కల్పించింది. ఫలితంగా దేశంలో తయారయ్యే ప్రతి 5 మొబైల్ హ్యాండ్ సెట్స్‌లో ఒకటి ఆంధ్రప్రదేశ్‌లో తయారవుతోంది. ఆటోమొబైల్ రంగంలో బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడులతో కియా మోటార్స్ కేవలం 9 నెలల్లో అనంతపురంలో ఫ్యాక్టరీ నిర్మించి కార్ల ఉత్పత్తిని ప్రారంభించింది. అపోలో టైర్స్, అశోక్ లేలాండ్, హీరో మోటోకార్ప్ తదితర సంస్థల పరిశ్రమల నిర్మాణాలు ఊపందుకున్నాయి. ఇసుజు కంపెనీ తన వ్యాపార ఉత్పత్తి కార్యకలాపాలు మొదలుపెట్టింది. ప్రపంచ ప్రఖ్యాత సంస్థలైన పెప్సీకోలా, కెలాగ్స్, పామోలివ్ తదితర సంస్థలు వాణిజ్య కార్యక్రమాలు ప్రారంభించాయి. తయారీరంగంతోపాటు సేవారంగాన్ని పెంచేందుకు టూరిజం ప్రాజెక్టులు, హోటళ్లు – రవాణా రంగంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. విశాఖపట్నంలో ఐటీ పరిశ్రమలకు గట్టి పునాది ఏర్పడింది. ఫిన్‌టెక్ సంస్థలు, డేటా సెంటర్‌లు తదితర కార్యక్రమాలతో ఐటీ రంగంలో ఉద్యోగావకాశాలు మెరుగయ్యాయి.

దేశంలో తయారయ్యే 10 ఫోన్లలో 2 ఏపీ నుండే

ఆటోమొబైల్ రంగం రూ. 24,615 కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది. భారత దేశంలో తయారవుతున్న ప్రతి 10 మొబైల్ ఫోన్లలో 2 ఫోన్లు ఆంధ్రప్రదేశ్ లో తయారవుతున్నాయి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో నెలకు దాదాపు 35 లక్షల ఫోన్లు తయారవుతున్నాయి. మొబైల్ మాన్యుఫాక్చరింగ్ హబ్‌గా చేశాం. ఈ 5 ఏళ్లలో పరిశ్రమల ద్వారా 7.7 లక్షల మందికి ఉపాధి లభించింది. వీటిలో భారీ మరియు మెగా ప్రాజెక్టుల నుంచి 2.51 లక్షల మందికి ఎంఎస్ఎంఈల ద్వారా 3.3 లక్షల మందికి ఉపాధి లభించింది. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ సమన్వయంతో వచ్చిన ఉద్యోగాలు 1.78 లక్షలు. మొత్తం 7.7 లక్షల మందికి ఉపాధి కల్పించాం.

భారత దేశంలో తయారవుతున్న ప్రతి 10 మొబైల్ ఫోన్లలో 2 ఫోన్లు ఆంధ్రప్రదేశ్‌లో తయారవుతున్నాయి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో నెలకు దాదాపు 35 లక్షల ఫోన్లు తయారవుతున్నాయి.

పరిశ్రమలు - భవిష్యత్ ప్రణాళిక

- ఇప్పటికి అంగీకరించి వివిధ దశలలో ఉన్న రూ. 15.48 లక్షల కోట్ల పెట్టుబడులు చేయనున్న కంపెనీలన్నింటినీ వాస్తవరూపం దాల్చే కృషి నిరంతరం జరుగుతుంది.
- ఆంధ్రప్రదేశ్‌లో సహజ వనరులు పుష్కలంగా ఉన్నాయి. గ్రానైట్, నాపరాయి, సిలికా, క్వార్ట్జ్, ఇనుము తదితర ఖనిజాల తవ్వకం పర్యావరణానికి భంగం కలగని విధంగా, సమతుల్యంగా వాడుకుని ఉద్యోగ కల్పనకు ఈ సహజవ నరులను సద్వినియోగపరుస్తాం. ఇవికాక, రాష్ట్రానికి మరో రూ.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుంది.
- ప్రకాశం జిల్లాలో రూ.24,500 కోట్లతో కాగిత పరిశ్రమను ఏర్పాటు చేస్తాం. ఫలితంగా 6 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కలగనున్నాయి. 50 వేల మంది రైతులకు పరోక్ష లబ్ధి కలుగుతుంది.
- తూర్పు గోదావరి జిల్లాలో హాల్దియా పెట్రోకెమికల్స్ ద్వారా మెగా పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తాం. ఈ సంస్థ రూ. 62,000 కోట్ల పెట్టుబడి పెట్టి 5,000 మందికి ఉద్యోగాలు కల్పించనున్నది.
- కడప జిల్లా మైలవరంలో రూ. 18,000 కోట్ల పెట్టుబడితో రాయలసీమ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నాం. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఒక లక్ష మందికి ఉద్యోగాలు కల్పిస్తాం.
- 2023 నాటికి 200 టెక్స్‌టైల్ మెగా పార్క్‌లలో 3 లక్షల ఉద్యోగాలను కల్పించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఇప్పటికే రూ. 700 కోట్ల టర్నోవర్ తో పరిశ్రమ ఏర్పాటు చేసిన నిషా డిజైన్స్ తన రెండో పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. ఇంకా అనేక ఐటీ దిగ్గజ సంస్థలు ఏపీలో తమ పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నాయి.
- కర్నూలు జిల్లా ఓర్వకల్ లో 860 ఎకరాలలో ఫార్మాస్యూటికల్ పార్క్ ఏర్పాటు చేస్తున్నాం. రూ.10,000 కోట్ల పెట్టుబడులతో 100 కంపెనీలు ఏర్పాటు కానున్నాయి. 12,000 ఉద్యోగాలు వస్తాయి.

- విజయనగరం, కర్నూల్, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో మెగా ఫుడ్ పార్కులు, కడప, చిత్తూర్, విజయనగరం జిల్లాల్లో అయిదు ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్కులు, పశ్చిమగోదావరి, గుంటూరు, కృష్ణాజిల్లాల్లో ఫుడ్ పార్కులు స్థాపిస్తాం.
- తిరుపతిలో 2 ఎలక్ట్రానిక్స్ క్లస్టర్లు, కర్నూల్ ఓర్వకల్ లో మెగా ఇండస్ట్రియల్ పార్క్ (12,203 ఎకరాలు), కర్నూలులో మెగా సీడ్ పార్క్ (650 ఎకరాలు), కడపలో కొప్పర్తి మెగా ఇండస్ట్రియల్ పార్క్ 6,553 ఎకరాలలో ఏర్పాటు చేస్తాం.
- విశాఖలో రూ.70 వేల కోట్లతో అదాని డేటా సెంటర్, సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు అదాని గ్రూప్ ముందుకొచ్చింది. ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలలో పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించాం.
- రాజధాని నగరం అమరావతిలో ఐటీ, సాఫ్ట్‌వేర్ పరిశ్రమలను ఏర్పాటు చేశాం.

మౌలిక రంగాల అభివృద్ధి - ఎంఎస్ఎంఈ పార్కులు

- సూక్ష్మ, చిన్న పరిశ్రమల స్థాపన కోసం 175 నియోజకవర్గాలలో ఎంయస్ఎంఈ క్లస్టర్‌లు ఏర్పాటు చేస్తాం. ఇప్పటికే 31 నియోజక వర్గాలలో ఎంయస్ఎంఈ పార్కులు ప్రారంభమై 6 వేల పైచిలుకు కేటాయింపులు జరిగాయి.
- మిగతా నియోజకవర్గాలలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసి చిన్న పరిశ్రమలకు అవసరమైన భూమి, నీరు, విద్యుత్ తదితర మౌలిక అవసరాలు కల్పిస్తాం.
- మౌలిక వసతులు అభివృద్ధిపరిచేందుకు వైజాగ్-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ (వీసీఐసీ) నిర్మాణంలో రోడ్లు, మంచినీరు, విద్యుత్ తదితర సదుపాయాల్ని ఏర్పాటు చేస్తున్నాం. ఈ కారిడార్ అభివృద్ధికి రూ. 6,400 కోట్లు ఖర్చు చేస్తాం. చెన్నై-బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్ పనులు రానున్న రోజుల్లో వేగంగా చేపడతాం.
- ఆయా ప్రాంతాలలోని అనుకూలతను బట్టి రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో పరిశ్రమలు, ఐటీ పరిశ్రమలు అభివృద్ధి చేస్తున్నాం.
- ఖనిజ సంపద సద్వినియోగం, మెరుగైన ఉపాధికల్పన ధ్యేయంగా పారిశ్రామికీకరణ చర్యలు చేపడతాం.
- ఇలా అనేక పారిశ్రామిక అభివృద్ధి చర్యలు తీసుకుంటూ ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచంలోనే ఒక పెద్ద పెట్టుబడుల ఆకర్షణ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తెలుగుదేశం ప్రభుత్వం చర్యలు చేపడుతుంది.

ఐటీ రంగం

రూ. 65 వేల కోట్ల పెట్టుబడులు 2.5 లక్షల ఉద్యోగాలు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీమాంధ్ర ప్రాంతం ఐటీ రంగంలో పెద్ద అభివృద్ధికి నోచుకోలేదు. కేవలం 132 కంపెనీలలో 20 వేల మంది ఉద్యోగస్తులు మాత్రమే ఉండేవారు. గత 5 ఏళ్లలో ప్రభుత్వం చేపట్టిన సరళీకృత విధాన నిర్ణయాల వల్ల, ప్రోత్సాహకాల వల్ల 2.5 లక్షల ఉద్యోగాలు వచ్చే విధంగా రూ.65 వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయి. ఐటీ రంగం అభివృద్ధి చెందేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్ పాలసీ, స్టార్టప్ ఇన్నోవేషన్ పాలసీ, సైబర్ సెక్యూరిటీ పాలసీ, యానిమేషన్, గేమింగ్ పాలసీ మొదలైన విధానాలు ప్రకటించినందువల్ల ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాలకు ఆంధ్రప్రదేశ్ డెస్టినేషన్‌గా మారింది. పేరు పొందిన కంపెనీలైన టీసీఎల్, వోల్టాస్, ఫాక్స్‌కాన్, అదాని, హెచ్‌సీయల్, ఫ్రాంక్లిన్ టెంపుల్‌టన్ తదితర ప్రసిద్ధ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్నాయి. విశాఖపట్నం కేంద్రంగా పలు రంగాలకు చెందిన సదస్సులు జరిపి ఫిన్‌టెక్, బ్లాక్‌చెయిన్ సాంకేతిక రంగాలలో విశాఖపట్నం నగరాన్ని ముఖ్య కేంద్రంగా మార్చేందుకు మా ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. రాష్ట్రంలో చేపట్టిన ఐటీ రంగ అభివృద్ధి కార్యక్రమాలకు గుర్తింపుగా వివిధ సంస్థల నుండి 25 అవార్డులు లభించాయి.

భవిష్యత్ ప్రణాళిక

రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమను విస్తరించేందుకు కృషి చేస్తాం. ఐటీ రంగానికి అనుకూలమైన నగర వాతావరణం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వలన విశాఖపట్నం వైపు సాఫ్ట్‌వేర్, ఫిన్‌టెక్, బ్లాక్ చెయిన్ సంస్థలు అనేకం ముందుకొస్తున్నాయి. కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించి విశాఖపట్నం కేంద్రంగా ఐటీ రంగాన్ని అభివృద్ధి చేస్తాం.

రాజధాని ప్రాంతంలో వివిధ ఐటీ, ఐటీ ఆధారిత పరిశ్రమలు, సేవా, వ్యాపార రంగాలకు అవసరమైన ఐటీ కంపెనీలను ప్రోత్సహిస్తున్నాం. డేటా సెంటర్లు, ఔట్‌సోర్సింగ్ కంపెనీలు మరియు ఇతర ఐటీ సంస్థలకు రానున్న కాలంలో అమరావతి ప్రధాన కేంద్రం కానుంది. రాజధాని ప్రాంతంలో హెచ్‌సీయల్, పై డేటా సెంటర్ ఇప్పటికే కార్యక్రలాపాలు ప్రారంభించాయి. చిత్తూరు జిల్లాలో ఎలక్ట్రానిక్స్ మ్యాన్యుఫాక్చరింగ్, సెల్‌ఫోన్ తయారీ కంపెనీలకు కేంద్రంగా మారనున్నది. శ్రీసిటీ, రేణిగుంట ప్రాంతాలలో రానున్న కాలంలో ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీలను ప్రోత్సహిస్తాం. అనంతపురం జిల్లాలో కూడా ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాలను ప్రోత్సహిస్తాం. కియా మోటార్స్, దాని అనుబంధ యూనిట్లకు అవసరమైన ఆటో ఎలక్ట్రానిక్ పరికరాల తయారీ, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ పరికరాల తయారీ అనంతపురం జిల్లాలో విరివిగా రానున్నాయి. బెంగుళూరు అనంతపురానికి దగ్గరగా ఉండడం వల్ల ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఎలక్ట్రానిక్స్ రంగాన్ని ప్రోత్సహిస్తాం. రానున్న 5 ఏళ్లలో కనీసం 2.5 లక్షల ఉద్యోగాలు ఐటీ రంగంలోను, 3 లక్షల ఉద్యోగాలు ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ రంగంలోను కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇదివరకే ప్రకటించిన వివిధ పాలసీలు, అదనపు రాయితీలు ఉపయుక్తంగా ఉంటాయని భావిస్తున్నాం.

పర్యాటక రంగం

195 పర్యాటక ప్రాజెక్టులు, రూ. 15వేల కోట్ల పెట్టుబడులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి విశేషమైన అవకాశాలున్నాయి. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన దేవాలయాలు, 974 కి.మీ. నిడివి గల సముద్ర తీరప్రాంతం , అంతర్జాతీయ ప్రాముఖ్యం గల బౌద్ధ క్షేత్రాలు, గుహలు, అరకు లాంటి చల్లని ప్రదేశాలు, గోదావరి, కృష్ణా నదులు, కొల్లేరు, పులికాట్ సరస్సులు ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగానికి గొప్ప అవకాశాలు.

ఈ అవకాశాలను వినియోగించుకుని జాతీయ, అంతర్జాతీయ పర్యాటకుల సందర్శనకు వీలుగా కావలసిన ప్రాథమిక సౌకర్యాలు, రవాణా సౌకర్యాలు, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేసి పర్యాటక రంగంలో పెద్ద ఎత్తున ఉపాధి కల్పించే దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేశాం. కాకినాడ వద్ద ఉన్న హోప్ ఐలాండ్, కోనసీమ, ఈకో టూరిజం ప్రాజెక్టులను, బుద్ధిస్ట్ సర్క్యూట్ ప్రాజెక్టులను, శ్రీశైలం, భవానీ ఐలాండ్, రాజమహేంద్రవరం, రాయలసీమ, అరకు స్వదేశీ దర్శన పథకం కింద గత 5 ఏళ్ళలో పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేశాం. రాష్ట్రంలో 195 టూరిజం ప్రాజెక్టులు రూ.15 వేల కోట్ల పెట్టుబడితో అమలుపరుస్తున్నాం. టూరిజం రంగంలో ఆంధ్రప్రదేశ్ దేశంలో 3వ స్థానంలో ఉంది.

ఆర్.కె. బీచ్ (వైజాగ్)

భవిష్యత్ ప్రణాళిక

- రానున్న 5 ఏళ్ళలో తీర ప్రాంతాలైన బీచ్ ఓడరేవు, చీరాల ప్రాంతాల్లో బీచ్ అభివృద్ధి కార్యక్రమాలు, ఈకో టూరిజం ప్రాజెక్టులు, అరకు ప్రాంతంలో ఎకో టూరిజం ప్రాజెక్టులను అభివృద్ధిపరచి ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష ఉద్యోగాల కల్పనకు టూరిజం రంగాన్ని అభివృద్ధి చేస్తాం.
- అమరావతి, నాగార్జునసాగర్‌లో బౌద్ధ యాత్రిక స్థలంగా తీర్చిదిద్దుతాం. నిర్మాణంలో వున్న పోలవరం రానున్న రోజుల్లో ప్రఖ్యాత విహార కేంద్రంగా మారుస్తాం.
- ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగ కల్పనకు పర్యాటక రంగంలో ఎక్కువ పెట్టుబడులు సాధించి ఉద్యోగ కల్పనకు కృషి చేస్తాం.
- రాజధాని చుట్టుపక్కల ఉన్న పర్యాటక స్థలాలను అభివృద్ధిపరచి, అమరావతి సందర్శనతోపాటు, ఉండవల్లి గుహలు, కొండపల్లి కోట, కొండవీటి కోట, ఇతర టూరిస్టు కేంద్రాలను అభివృద్ధిపరుస్తాం.
- రాజధాని నగరంలో సినిమా, టీవీ ఇన్‌స్టిట్యూట్ నిర్మాణానికి అవసరమైన స్థలం ఇచ్చి ఫిల్మ్ & టీవీ ఇన్‌స్టిట్యూట్ స్థాపిస్తాం
- విశాఖ నగరంలో చలనచిత్రాల నిర్మాణానికి అవసరమైన స్టూడియోలు మరియు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషిచేస్తుంది.

మీ భవిష్యత్తు నా బాధ్యత

టూరిజంలో 3వ స్థానం

యువజన ప్రణాళిక

నిత్య కృషీవలుడైన మన నారా చంద్రబాబు నాయుడుగారు ఒక స్ఫూర్తివంతమైన మార్గ నిర్దేశన చేయడం ద్వారా "భరోసా కలిగిన భవిష్యత్"ను యువతరానికి కల్పించాలని సంకల్పించారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించే "యువజన ప్రణాళిక పత్రం" (మేనిఫెస్టో) యువతలో నిబిడీకృతమై ఉన్న మంచి ఆలోచనలకు చక్కని రాచబాట వేయాలని భావిస్తోంది. వారి ఆశలను, ఆశయాలను ముందుకు తీసుకెళ్లే పథ నిర్దేశంగా ప్రభుత్వానికి దిక్సూచిలా ఉండి కొత్త ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణకు ముందుడుగు వేయాలని ఆకాంక్ష.

"ముఖ్యమంత్రి యువనేస్తం" దేశానికే మార్గదర్శకం

2014 మేనిఫెస్టోలో ప్రకటించిన హామీని నిలబెట్టుకున్నాం. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగానికి అర్హతలను సంపాదించుకునేందుకు నైపుణ్యాభివృద్ధితో పాటుగా "ముఖ్యమంత్రి యువనేస్తం" పథకం ద్వారా రూ.2 వేలు ఆర్థిక సహాయాన్ని ఇస్తున్నాం. ఇప్పటివరకు 4.50 లక్షల మంది ప్రతి నెలా ఈ నిరుద్యోగభృతి వినియోగించుకుంటున్నారు. నిరుద్యోగభృతితో పాటు యువతను పరిశ్రమలతో అనుసంధానించి, అప్రెంటిస్‌షిప్ కార్యక్రమాలు, శిక్షణా కార్యక్రమాలు చేపట్టాం.

4.5 లక్షల మందికి ముఖ్యమంత్రి యువనేస్తం ద్వారా ప్రతి నెలా రూ. 2000ల నిరుద్యోగభృతి అందజేస్తున్నాం. దీనితో పాటు నైపుణ్యాభివృద్ధి శిక్షణనిస్తున్నాం.

యువజన భవిష్యత్ ప్రణాళిక - రాబోయే 5 ఏళ్లలో 15 లక్షల ఉద్యోగాల కల్పన

- మన సమర్థతను పెంచుకొని ప్రపంచ పోటీతత్వ సూచీలో 2018-19 సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ 4.0 మార్కులు సాధించింది. ఇది భారతదేశ ర్యాంకు, మార్కుల కంటే ఎక్కువ. ప్రపంచ స్థాయి విలువలకు తగినట్లుగా బలమైన తయారీ రంగాన్ని నిర్మించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి ఈ ర్యాంకు తోడుగా నిలుస్తుంది. ఉత్పత్తి రంగంలో స్థిరమైన రెండంకెల వృద్ధిని సాధించడం ద్వారా వచ్చే 5 ఏళ్లలో 15 లక్షల ఉద్యోగాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాలను సాధించడానికి ఆర్థిక కారిడార్లు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా క్లస్టర్లు, ఆర్థిక నగరాలు, మౌలిక సదుపాయల కల్పన సంస్థలు, రాష్ట్రాన్ని లాజిస్టిక్స్ కేంద్రంగా మార్చడం వంటి 5 వ్యూహాత్మక మార్గాలను అమలు చేస్తుంది.

రాష్ట్ర యువజన అభివృద్ధి కార్పొరేషన్

యువత అవసరాలు, వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వారి సామాజిక ఆర్థిక అభివృద్ధికి పని చేసే "ఒక ప్రత్యేక కార్పొరేషన్" యువజన అభ్యున్నతికి ఏర్పాటు చేస్తాం. 2019లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే ఈ దిశగా చర్యలు తీసుకుంటాం.

ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గ కేంద్రంలో "యువజన బహుముఖ అభివృద్ధి కేంద్రాలు"

స్థానిక యువతలో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు 'బహుముఖ అభివృద్ధి కేంద్రాన్ని' ఏర్పాటు చేస్తాం. యువత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఈ కేంద్రం ద్వారా తెలుసుకుని వాటిని సద్వినియోగం చేసుకునే వాతావరణాన్ని కల్పిస్తాం.

ఫీజు రీయింబర్సుమెంట్ విధానం

యువత అభిరుచికి, ఆసక్తికి అనుగుణంగా తమ వృత్తి, ఉపాధి బాటను ఎంచుకోడానికి, వాటిని సాకారం చేయడానికి ప్రభుత్వం పెద్దన్న పాత్ర పోషిస్తుంది. అందుకే వారి అవసరాలకు అనుగుణంగా తగు రీయింబర్సుమెంట్ విధానాన్ని అమలు చేయాలనీ తెలుగుదేశం ప్రభుత్వం భావిస్తుంది. మార్కెట్ అవసరాలు, యువత అభిలాషకు అనుగుణంగా వారు ఎంచుకునే కోర్సులకు ప్రభుత్వం తరఫున రీయింబర్సుమెంట్ చేసేలా ఒక నిర్దిష్ట విధానాన్ని అమలు చేస్తాం. తమ అభిరుచికి అనుగుణంగా తగిన కళలలో యువత నైపుణ్య కోర్సులను చేయడానికి ప్రత్యేక స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం సమకూరుస్తుంది.

కళాశాలల్లో పూర్తి స్థాయి 'వైఫై' సదుపాయం

సమాచార వ్యవస్థ చాలా వేగవంతంగా మారుతోంది. వాటిని అందిపుచ్చుకునే వాతావరణం మన యువతకు అందుబాటులో ఉండాలంటే సాంకేతిక అవసరాలు మరింత చేరువలో ఉంచాలని తెలుగుదేశం పార్టీ భావిస్తున్నది. అందుకే ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞాన సాధనలో మూల అంశమైన ఇంటర్నెట్ - వైఫై యువతకు మరింత సులభతరంగా అందుబాటులో ఉంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వ కళాశాలలు, ప్రభుత్వ అనుబంధ కళాశాలల్లో అంతరాయం లేని ఇంటర్నెట్, వైఫై పూర్తి స్థాయిలో కల్పిస్తాం.

పార్టీ నిర్ణాయక కమిటీలలో యువతకు పదవులు

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి యువతే పార్టీకి వెన్నెముక. దేశ జనాభాలో కీలక పాత్ర పోషించే యువత తన వాణిని రాజకీయ వేదికలపై కూడా ఘనంగా వినిపించాలి. అభివృద్ధి సాధకులుగా వారి పాత్ర చాలా కీలకమని తెలుగుదేశం గుర్తించింది. యువత దేశ, రాష్ట్ర అభివృద్ధిలో కనీసం 33 శాతం పదవులలో ఉండి వారి వాణిని వినిపించాల్సిన అవసరం ఉంది. అందుకే యువతకు తెలుగుదేశం తన విధాన నిర్ణాయక కమిటీలలో 33% అవకాశం కల్పిస్తుంది. యువత రాజకీయ పదవులలో అధిక భాగం పొంది, సాధికారతలో ప్రధాన పాత్ర పోషించాలన్నది తెలుగుదేశం పార్టీ అభిమతం.

యువజన అభివృద్ధి సూచికలు

యువజన సాధికారత ప్రధాన ప్రమాణంగా పరిగణించి యువజన అభివృద్ధి సూచికలను నిర్ధారించాలని తెలుగుదేశం పార్టీ అభిప్రాయం. భౌగోళికంగా ఆంధ్రప్రదేశ్‌లో ఏ ప్రాంతంలో యువత ఎలా ఉంది, వారి అవసరాలు, ప్రగతి తదితర అంశాలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ఒక సూచికను రూపొందిస్తాం. ఇంకా యువత అభివృద్ధికి ఎక్కడ లోటుపాట్లు ఉన్నాయి... వాటిని ఎలా సవరించాలి అన్న అంచనాలకు రావడం దీని ద్వారా సులభతరమవుతుంది.

క్రీడా విశ్వవిద్యాలయం

రాష్ట్రంలో ఒక క్రీడా విశ్వవిద్యాలయాన్ని తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. ఇది కేవలం మౌలికంగా అభివృద్ధి అయ్యే ఒక నిర్మాణంగా కాకుండా క్రీడా స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పేలా ఉండాలన్నది తెలుగుదేశం పార్టీ యోచన. ఇందుకు ప్రపంచంలో ఎక్కడ ఎటువంటి కొత్త ప్రయోగాలు జరిగినా ... వాటిని ఇక్కడ అన్వయించి ఒక గొప్ప విశ్వవిద్యాలయాన్ని స్థాపిస్తాం. అలాగే కళాశాలల ప్రవేశాలల్లో స్పోర్ట్స్ కోటా పెంచుతాం.

ఉత్తమ క్రీడాకారులకు ప్రోత్సాహకాలు

తెలుగుదేశం ప్రభుత్వం క్రీడల ప్రోత్సాహానికి తొలి నుండి శ్రద్ధ చూపించింది. స్పోర్ట్స్ అకాడమీలు స్థాపించడం, నేషనల్ గేమ్స్ జరపడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో మెరికల్లాంటి యువ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధిస్తున్నారు. క్రీడా రంగాన్ని ప్రోత్సహించేందుకు పి.వి.సింధు, శ్రీకాంత్‌లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆర్థిక పారితోషికంతోపాటు డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగాలు కూడా ఇచ్చింది.

భవిష్యత్‌లో క్రీడలకు ఇంకా ప్రోత్సాహం అందించేందుకు ఒలంపిక్ క్రీడల్లో బంగారు పతకం సాధించిన వారికి రూ.6 కోట్లు, రజత పథకం సాధించిన వారికి రూ.5 కోట్లు, కాంస్యం పథకం సాధించిన వారికి రూ.4 కోట్లు పారితోషికం అందిస్తాం. అదేవిధంగా ఏషియన్ గేమ్స్‌లో బంగారు పతకం సాధించిన వారికి రూ.3 కోట్లు, రజత పతకం సాధించిన వారికి రూ.2 కోట్లు, కాంస్య పతకం సాధించిన వారికి రూ.కోటి పారితోషికంగా అందిస్తాం.

రాష్ట్ర యువ నాయకత్వ పురస్కారాలు

అనేక రంగాల్లో యువత అద్భుతాలు సృష్టిస్తున్నారు. అటువంటి వారిని గుర్తించి మరింత ప్రోత్సాహకాన్ని అందిస్తాం. యువతకు స్ఫూర్తినిచ్చేలా రాష్ట్ర యువ నాయకత్వ పురస్కారాలను అందిస్తాం.

కెరీర్ గైడెన్స్ వ్యవస్థ ఏర్పాటు

విద్య ఉపాధి సంబంధిత విషయాల్లో యువత తమ భవిష్యత్ బాటను ఎంచుకోవడంలో గందరగోళం పడకుండా వారి భవితకు ఒక మార్గం చూపేందుకు సరైన కెరీర్ గైడెన్స్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలుగుదేశం భావిస్తోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, ప్రభుత్వ కళాశాలల్లో చదువుకునే వారి కోసం కెరీర్ గైడెన్స్ కేంద్రాలను ఏర్పాటు చేస్తాం. గిరిజన విద్యార్థులకు మార్గదర్శనం చేసేందుకు మెరుగైన విద్య, ఉపాధి, ఉద్యోగాల కల్పనలో గిరిజనులకు ప్రత్యేకంగా కెరీర్ గైడెన్స్ కేంద్రాలను ఏర్పాటు చేస్తాం.

యువతలో ఆర్థిక అక్షరాస్యత

వ్యక్తిగతంగానూ, సామాజికంగానూ యువత చక్కటి పురోగతి సాధించాలంటే ఆర్థిక అంశాల్లో కూడా మంచి అవగాహన ఉండాలి. యువత తమ జీవితంలో విజయాలను సాధించడానికి విద్యాభివృద్ధితో పాటు ఆర్థిక స్వావలంబన కూడా సాధించాలి. సంపాదన, పొదుపు, భవిష్యత్ అవసరాలు, ఉన్నత చదువులకుతగిన ఆర్థిక వనరులు, అందుకు తగ్గ ప్రణాళిక, ప్రభుత్వం తరపున ఆర్థిక భరోసా, బ్యాంకులు, ఆర్థిక సంస్థల కార్యకలాపాలు, తదితర అంశాల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహిస్తాం.

మనోధైర్యాన్ని పెంచే కార్యక్రమం

ప్రస్తుత సామాజిక వాతావరణంలో యువత అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ ప్రయాణంలో ఒడిదుడుకులు తట్టుకోలేని వారు కొన్ని సందర్భాల్లో తీవ్ర ఒత్తిళ్లకు లోనవ్వడం... దురదృష్టవశాత్తూ ఆత్మహత్యలకు పాల్పడడం అడపాదడపా చూస్తున్నాం. అటువంటి పరిస్థితుల నుండి యువతను రక్షించేందుకు వారిలో ఉత్సాహం, ధైర్యం నింపి, ప్రయోజకులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమాలను రూపకల్పన చేస్తాం. ప్రతి విద్యా సంస్థలో కౌన్సిలింగ్ కేంద్రాల ఏర్పాటును తప్పనిసరి చేస్తాం. ప్రతి 3 నెలలకు ఒకసారి విద్యార్థులు కౌన్సిలింగ్ తరగతులకు హాజరయ్యేలా చర్యలు చేపడతాం.

మెడిసిన్‌లో పీజీ గ్రాడ్యుయేట్లు అందరికి మెరుగైన స్టయిఫండ్

వైద్య విద్యలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తున్న వారికి మెరుగైన స్టయిఫండ్ ఇచ్చి భవిష్యత్‌లో మంచి వైద్యులుగా రావడానికి ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు ఆసరాగా ఉంటుంది.

రాష్ట్ర యువజన పార్లమెంట్

ప్రభుత్వం తీసుకొనే విధాన నిర్ణయాల్లో యువత ఆలోచనలు కూడా కీలకంగా తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ ఆలోచన. భావి విధాన నిర్ణేతలు యువతరం ఆలోచనలను, అభిప్రాయాలను తప్పనిసరిగా స్వీకరించేలా తెలుగుదేశం చర్యలు తీసుకుంటుంది. ఇందు కోసం యూత్ పార్లమెంట్లు రూపకల్పన చేస్తాము. రాజకీయాలకు అతీతంగా ఇవి పని చేస్తాయి. ఈ పార్లమెంట్‌లో అందరూ తమ అభిప్రాయాలను సూటిగా నిర్మొహమాటంగా చెప్పుకునే వాతావరణం కల్పిస్తాం. దీని ద్వారా మరింత మంది యువతరం రాజకీయాలలోకి వచ్చే అవకాశాలు మెరుగుపరుస్తాం. ప్రభుత్వ పాలనలో యువత ఆలోచనలు, ఆశలకు మంచి స్థానం కల్పిస్తాం.

విద్యుత్‌రంగం - నవ్యాంధ్రలో విద్యుత్ వెలుగులు

రాష్ట్ర విభజనలో అశాస్త్రీయంగా జరిగిన విద్యుత్ కేటాయింపుల వలన 2014లో 22 మి.యూ. విద్యుత్ లోటు ఉండగా, కేవలం 2 నెలల వ్యవధిలో రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చుకున్నాం. మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రైతులకు 9 గం. ఉచిత విద్యుత్‌ను పగటిపూటనే సరఫరా చేస్తున్నాం. రైతులకు గత అయిదేళ్లుగా 3.5 కోట్ల విద్యుత్ కనెక్షన్లు ఇచ్చాం. గ్రామాలలో కరెంటు ఎపుడు వస్తుందో ఎపుడు పోతుందో అనే దుస్థితి నుండి గత అయిదేళ్లుగా గృహావసరాలకు, పారిశ్రామిక అవసరాలకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్‌ను ధరలు పెంచకుండా అందజేస్తున్నాం. రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు, గృహాలకు విద్యుదీకరణ పూర్తి చేశాం. గత 5 ఏళ్లలో విద్యుదుత్పత్తిని 9,529 మె.వా. నుండి 19,068 మె.వా.లకు పెంచుకున్నాం. పవన, సౌర విద్యుత్ ద్వారా రాష్ట్రంలో 7,464 మె.వా. విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నాం..

పేదలకు విద్యుత్ రాయితీలు

ప్రస్తుతం జగ్జీవన్‌జ్యోతి పథకం క్రింద ఎస్సీ, ఎస్టీ గృహాలకు 125 యూనిట్లు, అత్యంత వెనుకబడిన కులాల కుటుంబాలకు 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాం. ఈ ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని నెలకు 100 యూనిట్ల చొప్పున సమాజంలోని అన్ని వర్గాల పేదలకు ఇస్తాం.

ప్రస్తుతం అందిస్తున్న విద్యుత్ రాయితీలు

1.	ఎస్సీ, ఎస్టీ గృహాలకు	125 యూ. ఉచితం
2.	ఎంబీసీల గృహాలకు	100 యూ. ఉచితం
3.	దోబీఘాట్లకు	ఉచితం
4.	నర్సరీలకు	ఉచితం
5.	బార్బర్ / సెలూన్లకు	150 యూ. ఉచితం
6.	నేతన్నలకు	100 యూ. ఉచితం
7.	లాండ్రీలకు	100 యూ. ఉచితం

మీ భవిష్యత్తు నా బాధ్యత

24/7 నిరంతర విద్యుత్

విద్యుత్‌రంగం - భవిష్యత్ ప్రణాళిక

- రానున్న కాలంలో ధరలు పెంచకుండా పుష్కలంగా నిరంతర విద్యుత్
- రాబోయే పదేళ్ళలో సంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగం గణనీయంగా పెంచడం తెలుగుదేశం లక్ష్యం. పునరుత్పాదక వనరులతో విద్యుత్ ఉత్పత్తిని 40% పెంచటం, సంప్రదాయ ఇంధన వినియోగాన్ని 25% తగ్గించడం తెలుగుదేశం పార్టీ లక్ష్యం.
- 7,464 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్‌లో 4,059 మెగావాట్ల పవన విద్యుత్, 2,591 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి సాధ్యం.
- విద్యుత్ డిమాండ్ మరో 10 ఏళ్ళలో ప్రస్తుతమున్న దానికన్నా రెట్టింపు అవుతుందని అంచనా. అందుకు తగ్గట్టుగా ప్రస్తుత స్థాపిత సామర్థ్యాన్ని 9,529 మె.వా. నుంచి 2029 సంవత్సరానికి అది 56,000 మె.వా.కు పెంచాలని మా దీర్ఘకాలిక లక్ష్యం.
- అనంతపురం జిల్లాలో మరో సంవత్సరంలో 160 మెగావాట్ల సామర్థ్యంతో ప్రపంచంలోనే పెద్దదైన సౌర-పవన-హైబ్రిడ్ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేస్తాం. 4 సోలార్ పార్కులు 4,000 మెగావాట్ల సామర్థ్యంతో నెలకొల్పబోతున్నాము.
- గత ఐదేళ్లలో రైతులకు 31,725 సోలార్ పంపుసెట్ల పంపిణీ చేశాం. వచ్చే ఐదేళ్లల్లో మొత్తం రాష్ట్రంలో 17 లక్షల సాంప్రదాయ వ్యవసాయ పంపుసెట్లను సోలార్ పంపుసెట్లుగా మారుస్తాం. ఈ పథకం ద్వారా లభించే అదనపు విద్యుత్‌ను గ్రిడ్‌లోకి అనుసంధానం చేసి ఒక్కో పంపుపై సంవత్సరానికి కనీసం రూ.15,000 ఆదాయం రైతు పొందే సదుపాయం కల్పిస్తాం.
- రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాశ్వత భవనాల పైకప్పులను సోలార్ రూఫ్ టాప్ లుగా మార్చి వినియోగదారులకు అదనపు ఆదాయం చేకూరుస్తాం.
- 2014లో విద్యుత్ ట్రాన్స్మిషన్, పంపిణీ నష్టం 14% ఉండగా, ప్రస్తుతం దాన్ని 9.7% కి తగ్గించాం. ఏపీ ట్రాన్స్ కో, జెన్ కో లు స్థానిక స్మార్ట్ గ్రిడ్ లను ఏర్పాటు చేయడం ద్వారా పంపిణీ నష్టాన్ని 6 శాతం కన్నా తక్కువ తీసుకు రావాలన్న లక్ష్యంతో పనిచేస్తోంది.
- గత ఐదేళ్లలో దాదాపుగా విద్యుత్ ఛార్జీలు పెంచకుండానే మెరుగైన సేవలు అందించాం. 200 యూనిట్ల కన్నా తక్కువ వినియోగించే వారికి విద్యుత్ ఛార్జీలు పెంచలేదు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాబోయే రోజుల్లో దేశంలోనే తక్కువ ఛార్జీలు వసూలు చేసే రాష్ట్రంగా ఉండబోతోంది.
- పర్యావరణ పరిరక్షణ, ఇంధన వనరులను మరింత సమర్థవంతంగా వినియోగించుకోవడం తెలుగుదేశం విధానం. వచ్చే ఐదేళ్లలో తెలుగుదేశం ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా కనీసం 10 లక్షల విద్యుత్ వాహనాలు నడవాలన్నది లక్ష్యం.ఈ లక్ష్యం సాధించేందుకు అనుకూలమైన విధివిధానాలు ఖరారు చేశాం. అన్ని పట్టణాలు, ముఖ్యమైన జాతీయ రహదారుల వెంబడి ఎలక్ట్రిక్ వాహనాలకు అనువైన సౌకర్యాలను అందుబాటులోకి తెస్తుంది.

విద్యారంగం

5 వేల డిజిటల్ క్లాస్ రూమ్స్

4వేల వర్చువల్ క్లాస్ రూమ్స్

రూ. 5వేల కోట్లతో స్కూల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్

ప్రాథమిక విద్య

మానవ సమాజ వికాసానికి విద్య మౌలిక అవసరం. విద్యారంగ అభివృద్ధి ద్వారా రాష్ట్రాన్ని ఒక నాలెడ్జ్ సొసైటీగా మార్చాలనేది తెలుగుదేశం విధానం. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక, ఉన్నత, సాంకేతిక విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి పదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైన విద్యా రంగాన్ని మంచి మార్గంలో పెట్టేందుకు చేసిన ప్రయత్నాలు సత్ఫలితాలిచ్చాయి. ప్రధానంగా ప్రాథమిక స్థాయిలో విద్యార్థులు బడి మానివేయకుండా చూడగలిగాం. ప్రాథమిక స్థాయిలో 7% ఉన్న డ్రాపవుట్ రేషియోను పూర్తిగా నివారించాం. అప్పర్ ప్రైమరీ స్థాయిలో 5.2% ఉన్న డ్రాపవుట్ విధానాన్ని 0.43%కి తగ్గించగలిగాం. ప్రాథమిక విద్యలో 17వ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని 3వ స్థానానికి తీసుకెళ్ళగలిగాం.

2 డీయస్సీలు నిర్వహించి 18 వేల మంది ఉపాధ్యాయులను నియమించాం. డిజిటల్ విద్యావిధానానికి డిజిటల్ తరగతులను, వర్చ్యువల్ తరగతులను ప్రారంభించాం. 5 వేల డిజిటల్ తరగతులకుగాను ఇప్పటివరకు 2,300 డిజిటల్ తరగతులు ఏర్పాటయ్యాయి. 4 వేల వర్చ్యువల్ తరగతులకుగాను 1260 వర్చ్యువల్ తరగతులు పనిచేస్తున్నాయి. వీటితోపాటు 4 వేల మోడల్ ప్రైమరీ స్కూళ్ళను స్థాపించాం. 9,356 ప్రైమరీ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం సెక్షన్‌ను ప్రవేశపెట్టాం. బడికి వెళ్ళే ఆడపిల్లలకు 5.5 లక్షలకు పైగా సైకిళ్ళను పంపిణీ చేశాం. 96% పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు మరియు విద్యుత్ సౌకర్యం పూర్తి చేశాం.

మీ భవిష్యత్తు
నా బాధ్యత

డిజిటల్ క్లాస్ రూమ్‌లు

బడి ఈడు పిల్లలందరూ
100% ప్రాథమిక,
ప్రాథమికోన్నత పాఠశాలల్లో
ఉండే విధంగా కృషి చేస్తాం.
పాఠశాలలన్నింటిలో
కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటు చేస్తాం.

ప్రాథమిక విద్య - భవిష్యత్ ప్రణాళిక

- గత అనుభవం దృష్ట్యా రానున్న 5 ఏళ్ళలో ప్రాథమిక విద్యారంగానికి నూతన ఆవిష్కరణలు చేపడతాం. ప్రధానంగా విద్యార్థి కేంద్రంగా విద్యాబోధన జరిగి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడతాం.
- బడి ఈడు పిల్లలందరూ 100% ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఉండే విధంగా కృషి చేస్తాం. పాఠశాలలన్నింటిలో కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటు చేస్తాం.
- విద్యార్థుల ప్రగతిని మోనిటర్ చేసేందుకు స్కూల్ కార్డ్ విధానాన్ని ప్రవేశపెడతాం.
- విద్యార్థులలో అచీవ్‌మెంట్‌ను థర్డ్ పార్టీ అసెస్‌మెంట్ ద్వారా ప్రతి సంవత్సరం పర్యవేక్షిస్తాం. పాఠశాలల్లో విద్యార్థుల అచీవ్‌మెంట్ ప్రతి సంవత్సరం 8% పెరిగే విధంగా, సెకండరీ స్కూల్ స్థాయిలో 50% విద్యార్థులకు డిజిటల్ లిటరసీ సాధించే విధంగా విద్యారంగానికి అవసరమైన నిధులు మరియు వసతులు సమకూరుస్తాం.
- పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు, కుర్చీలు, బల్లలు ఏర్పాటు చేసేందుకు రూ.4,800 కోట్లతో కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. 2014లో రూ.13,726 కోట్లుగా ఉన్న ప్రాథమిక విద్యారంగ బడ్జెట్‌ను 2019 నాటికి రూ.22,800 కోట్లకు చేర్చాం.

ఉన్నత విద్య

ఉన్నత విద్యారంగంలో కేంద్రం ప్రకటించిన 11 విద్యా సంస్థలను ప్రారంభించుకున్నాం. ఈ 11 విద్యా సంస్థల స్థాపనకు కావలసిన రూ. 11,600 కోట్ల విలువైన 2,900 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ ప్రాంగణాలకు ప్రహరీ గోడల నిర్మాణానికి రాష్ట్రం రూ.130 కోట్లు ఖర్చు చేస్తున్నాం. కానీ, వాటికి అవసరమైన భవన, తదితర సౌకర్యాలు కేంద్ర ప్రభుత్వం ఇంకా కల్పించాల్సి ఉంది. కేంద్రం నిధుల విడుదల అరకొరగా చేయడం వల్ల ఆ సంస్థలకు కావలసిన భవన నిర్మాణాలు నత్తనడకన జరుగుతున్నాయి.

భవిష్యత్ ప్రణాళిక

- 28-02-2019 నాటికి ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల్లో తీసుకున్న ఉన్నత విద్యారుణాలు పూర్తిగా వడ్డీతో సహా మాఫీ చేస్తాం.
- రానున్న 5 ఏళ్లలో ఉన్నత విద్యా సంస్థలను 80% న్యాక్ **(NAAC)** అక్రిడేటెడ్ సంస్థలుగా మారుస్తాం. 80% మంది ఉన్నత విద్యా సంస్థల్లో, పాలిటెక్నిక్‌లో చదివే విద్యార్థులకు ఉద్యోగార్హతలు కలిగిన వారిగా తయారు చేస్తాం.
- కనీసం 60% మంది గ్రాడ్యుయేట్లకు ఇంటర్న్‌షిప్ లేదా అప్రెంటిష్‌షిప్ అవకాశాలు కల్పిస్తాం, వృత్తి విద్యా కోర్సులకు ప్రాధాన్యత కల్పిస్తాం.
- స్పోర్ట్స్ కోసం సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ క్షేత్రాలు స్థాపిస్తాం, కళలను ప్రోత్సహించేందుకు సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ క్షేత్రాలు స్థాపిస్తాం, ఉన్నత విద్యా సంస్థల్లో పరిశోధనల ద్వారా ఎక్కువ పేటెంట్లు సాధిస్తాం. ఉన్నత విద్యలో ఆంధ్రప్రదేశ్ తొలి 3 రాష్ట్రాల్లో ఒకటిగా నిలిపేందుకు కృషి చేస్తాం.
- ప్రభుత్వ విద్యా సంస్థలతోపాటు ప్రైవేటు రంగంలో విద్యా సంస్థలను ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు యూనివర్సిటీల చట్టం-2016లో రూపొందించుకున్నాం. 15 ప్రఖ్యాత విద్యా సంస్థలతో అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకున్నాం.
- విట్, ఎస్ఆర్ఎం తదితర సంస్థలు అమరావతిలో ఏర్పాటయ్యాయి. ప్రభుత్వ కళాశాలల్లోను, హైస్కూల్స్‌లో వర్చ్యువల్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటు చేశాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాలెడ్జ్ సొసైటీగా మార్చాలనే ప్రయత్నం కొనసాగిస్తాం.
- విద్యా సంస్థలలో పరిశోధనలు, వినూత్న ఆవిష్కరణలను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది. ఇన్నోవేషన్ సొసైటీ ఏర్పాటు చేసి, విద్యార్థులలో నిబిడీకృతమైన క్రియేటివిటీని వెలికితీస్తాం. "రూ.100 కోట్లతో ఇన్నోవేషన్ ఫండ్ ఏర్పాటు చేస్తాం".

మీ భవిష్యత్తు నా బాధ్యత

వైద్య రంగం-అందరికీ ఆరోగ్యం

ఎన్టీఆర్ వైద్య సేవ రూ.5 లక్షలకు పెంపు

వైద్య ఆరోగ్య రంగంలో వినూత్నమైన పథకాలను ప్రవేశపెట్టి జాతీయ స్థాయిలో మన రాష్ట్రం మంచి గుర్తింపు పొందింది. వైద్య ఆరోగ్య కార్యక్రమాలకు గత అయిదేళ్లలో రూ.34,000 కోట్లు కేటాయించాం. 108 సేవలను విస్తరించి 616 అంబులెన్స్ వాహనాలను వాడుతున్నాం. 177 ఊబర్ పథకం క్రింద పనిచేస్తున్నాయి. "ఎన్టిఆర్ వైద్యసేవ" పథకం కింద రూ.2.5 లక్షలు మాత్రమే మేనిఫెస్టోలో ప్రకటించగా, దానిని రెట్టింపు చేసి రూ.5 లక్షలకు పెంచడం జరిగింది. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహార సరఫరా, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యసేవలు, తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్ ఏర్పాటు ద్వారా ఆసుపత్రుల్లో కాన్పులు తదితర కార్యక్రమాల ఫలితంగా శిశు మరణాల రేటు తగ్గించాం. రాష్ట్రప్రభుత్వ తీసుకున్న చర్యలతో మాతా శిశుమరణాలు గణనీయంగా తగ్గిపోయాయి. ఆస్పత్రుల్లో ప్రసవం తరువాత తల్లీ-బిడ్డలను ఆస్పత్రినుంచి సురక్షితంగా ఇంటికి చేర్చడానికి తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ పథకం ప్రారంభించాం. నవజాత శిశువులకు ఎన్టీఆర్ బేబీకిట్స్ పంపిణీ చేస్తున్నాం. శిశుమరణాలు 2014లో 37% ఉండగా, ప్రస్తుతం అది 10.5% తగ్గింది. ఆస్పత్రుల్లో ప్రసవాలు 2018-19 నాటికి 99.2% పెంచాం. మాతృ మరణాల రేటు 2014లో 83% ఉండగా, ఇప్పుడు 65.81%కి తగ్గింది. గిరిజన ప్రాంతాలలో మొబైల్ అంబులెన్స్‌లు, పట్టణ ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు, ఎన్టిఆర్ బేబి కిట్స్, ఉచిత వైద్య పరీక్షలు ఉచిత డయాలసిస్, టెలి రేడియాలజీ తదితర వినూత్న కార్యక్రమాలు చేపట్టాం. తల్లి గర్భంలో నుంచి మహా ప్రస్థానం వరకు అన్ని దశలలో అన్ని వర్గాల వారికి వైద్య ఆరోగ్య సేవలు అందించి ఆరోగ్యకరమైన సమాజాన్ని స్థాపించే కృషి చేశాం. ఈ అయిదేళ్లలో 2 కొత్త మెడికల్ కళాశాలలను ఏలూరు, విజయనగరంలో స్థాపించాం. 33 వైద్యవిధాన పరిషత్ ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేశాం. 5,523 డాక్టర్లు, పారామెడికల్ ఇతర సిబ్బందిని నియమించాం.

మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఎన్‌టిఆర్ వైద్య సేవా ట్రస్టు ద్వారా పేదలకు వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నాం. 144 లక్షల కుటుంబాలకు 1,049 సేవలు, 133 సేవలను ప్రైవేట్, పబ్లిక్ హాస్పిటల్స్ ద్వారా అందిస్తున్నాం. దీంతోపాటుగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, జర్నలిస్టులకు, పెన్షనర్లకు కూడా వైద్య సేవలు అందిస్తున్నాం.

"ఎన్టీఆర్ వైద్యసేవ" ద్వారా రూ.5 లక్షల విలువైన రోగనిర్ధారక పరీక్షలు చికిత్స ఉచితంగా అందిస్తున్నాం. వైద్య పరీక్షలకు 105 ల్యాబ్స్ ఉన్నాయి. రాష్ట్రంలోని 113 పట్టణాల్లో రేడియాలజీ సేవలు అందుబాటులోకి తెచ్చాం. ఎంఆర్ఐ 13 పట్టణాల్లో, సీటీ స్కాన్ 15 పట్టణాల్లో అందుబాటులో ఉంది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రులలో 29 విభాగాల్లో 1044 రకాల చికిత్సలు, వ్యాధి నిర్ధారక పరీక్షలు ఎన్‌టిఆర్ వైద్యసేవలో జరుగుతాయి. రాష్ట్రంలోని 15 బోధనా ఆస్పత్రులు, అన్ని జిల్లా ఆస్పత్రులు నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ అండ్ హెల్త్ ప్రొవైడర్స్ కు అనుసంధానంతో ఉన్నతీకరించాం. విశాఖలో ఆంధ్రప్రదేశ్ మెడిటెక్ జోన్ తీసుకొచ్చి వైద్య పరికరాల ఉత్పత్తికి మార్గం సుగమం చేశాం. ఇప్పటికి 10 జాతీయ, 4 అంతర్జాతీయ సంస్థలు మెడిటెక్ జోన్ లో తమ ఉత్పత్తి కేంద్రాలు ప్రారంభించాయి. క్షయ వ్యాధి దాదాపు నిరోధించాం.

చంద్రన్న సంచార చికిత్స ద్వారా వైద్యాన్ని ప్రజల ముంగిటకే తీసుకెళ్లాం. చంద్రన్న సంచార చికిత్స కోసం 292 మొబైల్ వాహనాలు పనిచేస్తున్నాయి. వీటిద్వారా 9 రకాల వైద్య పరీక్షలతో 50 రకాల ఔషధాలు ఉచితంగా ఇచ్చాం.

రాష్ట్ర ప్రభుత్వం 7,548 సబ్ సెంటర్లు, 1,147 ప్రైమరీ హెల్త్ సెంటర్లు, 195 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, 28 ఏరియా ఆస్పత్రులు, 13 జిల్లా కేంద్ర ఆస్పత్రులు, 23 బోధనా ఆస్పత్రుల ద్వారా ప్రజలకు వైద్య సదుపాయాలు కల్పిస్తోంది.



వైద్యరంగం - భవిష్యత్ ప్రణాళిక

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు కృషిచేస్తాం. ప్రజల ప్రాథమిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఆహార భద్రతను కల్పించడంతోపాటు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా మెరుగైన పర్యావరణాన్ని కల్పిస్తాం.
- రాష్ట్రంలోని స్విమ్స్, విమ్స్, జీజీహెచ్ గుంటూరు, విజయవాడ, కర్నూలు మరియు శ్రీకాకుళంలోని ప్రభుత్వ ఆసుపత్రులను అంతర్జాతీయ ప్రమాణాలు గల కేంద్రాలుగా మారుస్తాం. అన్ని జిల్లా కేంద్రాలలో "క్యాన్సర్ హాస్పిటల్స్" నిర్మిస్తాం.
- అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో పరీక్షలు, మందులు పూర్తిగా ఉచితంగా అందుబాటులోకి తెస్తాం.
- రాష్ట్ర రహదారులు, జాతీయ రహదారుల వెంట ప్రతి 50 కి.మీ. పరిధిలో ఒక ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేస్తాం.
- రాష్ట్రంలో వైద్య విద్యా రంగంలో ప్రస్తుతం ఎంబీబీఎస్ సీట్లు 3,800 ఉండగా, పోస్టు గ్రాడ్యుయేట్ సీట్లు 1,725 మాత్రమే ఉన్నాయి.
- పోస్టు గ్రాడ్యుయేట్ సీట్ల డిమాండు దృష్ట్యా వీటి సంఖ్యను ఎంబీబీయస్ సీట్లతో సమానంగా పెంచేందుకు కృషి చేస్తాం.
- రాష్ట్రంలో ఇంకా అవసరమై పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు నిర్మిస్తాం.
- రాష్ట్రంలో ఉండే అన్ని సబ్ సెంటర్లను ఈ-సబ్ సెంటర్లుగా మార్చి రోగ నిర్ధారణ పరీక్షలు సబ్ సెంటర్ స్థాయిలో నిర్వహిస్తాం.
- ప్రజలందరికీ టెలీ ఆప్తమాలజీ కేంద్రాల ద్వారా పేద ప్రజలందరికీ కంటి పరీక్షలు సమగ్రంగా నిర్వహిస్తాం.
- రాష్ట్రంలోని అన్ని ఆరోగ్య కేంద్రాలను ఎన్ఏబీహెచ్ మరియు ఎన్‌క్యూఏయస్ సర్టిఫికేషన్ పొందుతాం.
- ఆంధ్రప్రదేశ్‌లోని పౌరులందరికీ డిజిటల్ హెల్త్ లాకర్ ద్వారా ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ ఏర్పాటు చేస్తాం.
- ఆంధ్రప్రదేశ్‌లోని పౌరులందరికీ యూనివర్సల్ హెల్త్ కేర్ కిందకు తీసుకువస్తాం.
- గిరిజన ప్రాంతాల్లో నివసించే మహిళలు కాన్పుల సమయంలో పడుతున్న ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని ప్రవేశపెట్టిన బైక్ అంబులెన్స్‌లు గిరి జనాదరణ పొందాయి. రాబోయే 5 ఏళ్ళలో వీటిని మరింత విస్తృతం చేస్తాం.
- 'నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం' ద్వారా రాష్ట్రంలోని 13 జిల్లాలలో 48 డయాలసిస్ సెంటర్లు నెలకొల్పాం. డయాలసిస్ పేషెంట్లకు నెలకు రూ.2500 పెన్షన్లు ఇస్తున్నాం. ఇటీవలే ఈ పెన్షన్ రూ.5000 చేశాం.
- మాతృత్వ మరణాలు ఇప్పుడున్న 65.85 నుండి 30కి తగ్గించేందుకు, శిశు మరణాలను 10.5 నుండి 6కు తగ్గించేందుకు కృషి చేస్తాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని లెప్రసీరహిత మరియు టీబీ రహిత రాష్ట్రంగా మారుస్తాం.

మీ భవిష్యత్తు నా బాధ్యత

పేపర్‌లెస్ క్యాబినెట్

సుపరిపాలన, సాంకేతిక పరిజ్ఞానం

పూర్తి స్థాయిలో డిజిటల్ పాలన

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు మెరుగైన పరిపాలన పద్ధతులు, ప్రభుత్వ సమర్థత, వ్యవస్థల బలోపేతం అతి ముఖ్యాంశాలు. ఈ దిశగా గత 5 ఏళ్లలో అనేక అడుగులు వేశాం. రియల్ టైమ్ గవర్నరెన్స్ **(RTG)**, ఈ-ప్రగతి, ఆర్థికాభివృద్ధి మండలి **(EDB)** ఏర్పాటు చేసుకున్నాం. నాయకత్వ సంస్థ, ఎక్స్‌లెన్స్ అండ్ గవర్నెన్స్ **(ILEG)**, పారిశ్రామిక నడవా అభివృద్ధి సంస్థ **(APICDA)**, **MSME** కార్పొరేషన్, కోల్డ్ చైన్ కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. ప్రభుత్వ ఉద్యోగుల్లో సామర్థ్యాన్ని పెంచేలా దాదాపు 100 మంది ఉన్నతాధికారులకు సింగపూర్‌లోని **LKY** స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీలో శిక్షణ ఇప్పించాం. అన్ని స్థాయిలలో ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాన్ని పెంచేలా శిక్షణా కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. సాధికార కమిటీల ద్వారా ప్రభుత్వ నిర్ణయాలు వేగంగా, పారదర్శకంగా తీసుకుంటున్నాం. సాంకేతిక పరిశోధన నిధి ఏర్పాటు ద్వారా విజ్ఞాన, సాంకేతిక పరిశోధనను వేగవంతం చేశాం. మొత్తంగా తెలుగుదేశం ప్రభుత్వం డిజిటల్ పరిపాలన దిశగా కీలక అడుగులు వేస్తోంది.

**ప్రజా సేవలను సమర్థవంతంగా,
బాధ్యతాయుతంగా,
వేగవంతంగా అమలు జరిపేందుకు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రియల్‌టైమ్ గవర్నెన్స్ అనే
వ్యవస్థను ఏర్పాటు చేసింది.**

మన "రియల్‌టైమ్ గవర్నెన్స్" దేశానికే నమూనా

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో అందుబాటులోకి వచ్చిన ఆధునిక పరిజ్ఞానం, పరికరాల వినియోగం ద్వారా ప్రజా సేవలను సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా, వేగవంతంగా అమలు జరిపేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రియల్‌టైమ్ గవర్నెన్స్ అనే వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఈ వ్యవస్థ ద్వారా ప్రజల విజ్ఞప్తులను స్వీకరించి సత్వరంగా పరిష్కరించడం, ప్రజలకు సంతృప్తికరమైన సేవలను ప్రభుత్వశాఖల ద్వారా అందిస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ముందస్తు అంచనాల ద్వారా ప్రజలకు సమాచారాన్ని అందించి ఆస్తి, ప్రాణ నష్టాలను తగ్గించడం ఈ రియల్‌టైమ్ గవర్నెన్స్ వ్యవస్థ వలన సాధ్యమైంది. ఈ వ్యవస్థను వినియోగించుకుని రేషన్ సరుకుల పంపిణీ ఎన్‌టిఆర్ భరోసా, ఎన్‌టిఆర్ వైద్యసేవలకు సంబంధించిన లబ్ధిదారుల సమాచారాన్ని తరచుగా విశ్లేషిస్తుంది. రైతులకు, నిరుద్యోగ యువతకు, లబ్ధిదారులకు అందించేందుకు కావలసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆర్‌టిజిఎస్ వివిధ శాఖలకు అందిస్తున్నది. రానున్న రోజుల్లో భూదార్ పథకం క్రింద భూమి పత్రాలను డిజిటైజ్ చేస్తుంది.



అవినీతిరహిత పాలన - పారదర్శక నిర్ణయాలు

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను పేపర్‌లెస్ కార్యాలయాలుగా మార్చే దిశగా కృషి జరిగింది. మండలస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఈ-ఫైల్ విధానం నిర్వహిస్తున్నాం. దేశంలోనే తొలిసారిగా ఈ-కేబినెట్ విధానాన్ని ప్రవేశపెట్టాం. ఫైళ్ల కదలికను, ఆలస్యాన్ని నివారించేందుకు ఈ-ఫైల్ విధానంబాగా ఉపయోగపడుతుంది. రానున్న కాలంలో ఈ వ్యవస్థను పటిష్టపరచి ప్రభుత్వ కార్యక్రమాలు పారదర్శకంగా నిర్వహిస్తాం. ప్రభుత్వ పాలనను ప్రజలకు మరింత దగ్గర చేసేలా అనేక సేవలను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తెచ్చాం. 'మీ-సేవ' కేంద్రాలను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేశాం. రాష్ట్రంలో 37 శాఖలకు చెందిన 447 పౌరసేవలు మీ-సేవ కేంద్రాల ద్వారా అందిస్తున్నాం.

1100 పీపుల్స్ ఫస్ట్

"1100 ప్రజలే ముందు" కాల్‌సెంటర్ ద్వారా రాష్ట్రంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని, తీరుతెన్నులను విశ్లేసిస్తూ ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకుని, వాటిని పరిష్కరించేందుకు "1100 కాల్‌సెంటర్" ఉపయోగపడుతోంది. మున్సిపల్ శాఖ ద్వారా గృహనిర్మాణ అనుమతులను ఆన్‌లైన్‌లోనే ప్రవేశపెట్టాం.

సుపరిపాలన - భవిష్యత్ ప్రణాళిక

ప్రభుత్వం ద్వారా అనుమతులు పొందవలసిన వివిధ లైసెన్సుల, అనుమతులు ఆన్‌లైన్ విధానంలోనే పొందే వెసులుబాటు రానున్న 5 ఏళ్ళలో కల్పిస్తాం. ఇటువంటి టెక్నాలజీ వినియోగించుకునే కార్యక్రమాల ద్వారా అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడం వల్ల పారదర్శక పాలన అందిస్తాం.

వయాడక్ట్ సూత్రం - ఆధునిక మంత్రం

సాంకేతిక రంగం మానవుని జీవన విధానంలో అంతర్భాగమైంది. ప్రభుత్వం నిర్వహించే పలు కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు జరిపేందుకు సాంకేతిక పరిజ్ఞానం, సాంకేతిక పరికరాలు ఉపయోగపడతాయి. తెలుగుదేశం ప్రభుత్వం సాంకేతికతను వినియోగించుకోవడంలో అగ్రస్థానంలో నిలిచింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని పలు రంగాల్లో వినియోగించుకుంటున్నాం. ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇంకా విస్తృతస్థాయిలో వినియోగించుకోవడం, పరిపాలనలో దార్శనికత, నూతన విషయ శోధన, జవాబుదారీతనం మొదలైన ప్రక్రియలన్నీ జోడించి మెరుగైన ఫలితాలు సాధించేందుకు 'వయాడక్ట్' అను సూత్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తుంది.

"దృష్టి ఉండి దార్శనికత లేకపోవటమే నిజమైన అంధత్వం" అంటారు 'హెలెన్‌కెల్లర్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విజన్ 2020 ప్రకటించి అమలు చేసి చూపిన ఘనత తెలుగుదేశం పార్టీ ది. విభజనానంతరం ఆంధ్రప్రదేశ్‌లో స్పష్టమైన దార్శనికతతో ఏ ఏ సంవత్సరానికి ఏఏ మైలురాళ్ళు రాష్ట్రం దాటాలని స్పష్టంగా నిర్వచించుకొని వాటిని సాధించడానికి 'వయాడక్ట్' అనే తారకమంత్రాన్ని అమలుచేసి చూపిస్తున్నాం.

'వయాడక్ట్' అనేది ఒక లాటిన్ పదం. అడ్డంకులు దాటి అభివృద్ధివైపు తీసుకెళ్లే రాజ మార్గమని, ఆటంకాలను అధిగమించి గమ్యానికి చేర్చే వారధి అని అర్థం.

వి అంటే విజన్... దార్శనికత

ఐ అంటే ఇన్నోవేషన్... నూతన ఆవిష్కరణ

ఏ అంటే అకౌంటబిలిటీ.... జవాబుదారీతనం

డి అంటే డిజిటలైజేషన్...

యు అంటే ఊబరైజేషన్

సి అంటే కన్వర్జెన్స్

టి అంటే టెక్నాలజీ అండ్ ట్రాన్స్‌ఫర్మేషన్

వయాడక్ట్ తారకమంత్రం ద్వారా...

2022 నాటికి దేశంలో అత్యుత్తమ 3 రాష్ట్రాల్లో ఒకటిగాను..

2029 నాటికి దేశంలోనే అత్యుత్తమ రాష్ట్రంగానూ....

2050 నాటికి ప్రపంచ అత్యుత్తమ పెట్టుబడుల గమ్యం గానూ ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దటమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం.

ఉద్యోగుల సంక్షేమం

ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం - 43% ఫిట్‌మెంట్

తెలుగుదేశంపార్టీ 2014 మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రభుత్వ ఉద్యోగుల వయస్సు 60 సం॥లుగా పెంచాం. ఆనాడు ప్రభుత్వం నియమించిన పే రివిజన్ కమిషన్ సిఫారసులకు మించి ఉద్యోగుల జీతభత్యాలను 43% ఫిట్‌మెంట్‌తో అంగీకరించాం. ఉద్యోగుల బదిలీలు, ప్రమోషన్లలో ఉదారంగా వ్యవహరించి వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాం. హైదరాబాద్ నుండి అమరావతికి బదిలీ అయిన విధానాలకు వసతి సౌకర్యం కల్పించాం.

ఇళ్ళస్థలాల కేటాయింపు

ఉద్యోగులందరూ రిటైర్‌మెంట్ అయ్యేలోగా గృహసౌకర్యం పొందే విధంగా అమరావతి, జిల్లా కేంద్రాలు, ఇతర ప్రాంతాలకు సంబంధించిన ఇళ్ళ స్థలాలు కేటాయించే పాలసీని అమలులోకి తెచ్చాం.

రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ఉద్యోగుల పాత్ర గణనీయమైనది. తెలుగుదేశం ప్రభుత్వం ఉద్యోగులతో స్నేహపూర్వక సంబంధ బాంధవ్యాలు కలిగి ఉంటుంది. భవిష్యత్తులో కూడా కొత్త రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యాన్ని కల్పిస్తూ వారి సేవలను సమర్థవంతంగా వినియోగించుకుంటాం.

గత ఐదేళ్ళలో మన రాష్ట్రం 732 అవార్డులు సాధించడంలో ఉద్యోగుల పాత్ర కీలకం. ప్రభుత్వానికి వెన్నంటి ఉండి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములైన ఉద్యోగులను తెలుగుదేశం పార్టీ అభినందిస్తున్నది.

చిరుద్యోగుల సంక్షేమం

ప్రభుత్వ ఉద్యోగులతోపాటు సేవా కార్యక్రమాలు అందిస్తున్న చిరుద్యోగులకు కూడా జీతభత్యాలు ఉదారంగా పెంచడం జరిగింది. అంగన్‌వాడీ వర్కర్లకు రూ.2 వేలు మాత్రమే ఉన్న నెల జీతం రెండు దఫాలుగా పెంచి రూ.10,500 చేయడం జరిగింది. అదేవిధంగా మినీ అంగన్‌వాడీ వర్కర్లకు, హెల్పర్లకు రూ.1,200 నుండి దఫాలుగా పెంచి ప్రస్తుతం రూ.6 వేలుగా నిర్ణయించడం జరిగింది.

వేతనాలు ఐదారు రెట్ల పుంపు

హోమ్‌గార్డ్‌లకు వేతనాన్ని రోజుకు రూ.300 నుండి రూ.600కు పెంచడం జరిగింది. విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ల వేతనాలు రూ.3 వేల నుండి రూ.10,500లకు పెంచాం. ఆశా వర్కర్లకు రూ.3 వేలు ఫిక్స్‌డ్ వేతనం మరియు వారి పనిని బట్టి రూ.6 వేల నుండి రూ.8,500 వరకు వచ్చే ఏర్పాట్లు చేశాం. 2008లో నియమించబడ్డ కాంట్రాక్టు ఉపాధ్యాయులకు, డీయస్సీ ఉపాధ్యాయులకు వేతనాలు సవరిస్తూ 43% ఫిట్‌మెంట్‌తో వేతనాలు సవరించాం. ఏపీయస్ఆర్టీసీ ఉద్యోగులకు కూడా 43% ఫిట్‌మెంట్ అందించాం. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు వర్కర్లకు కూడా వేతనాలు పెంచాం. "వెలుగు" సిబ్బంది వేతనాలు పెంచాం. గ్రామసమాఖ్య సమన్వయకర్తల వేతనం పెంచాం. మధ్యాహ్న భోజన ఏజెన్సీలు, రేషన్ డీలర్ల కమీషన్ పెంచాం.

అసంఘటిత కార్మికుల సంక్షేమం

తెలుగుదేశం ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది. 2014 మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రాష్ట్రంలో "అన్న క్యాంటీన్ల"కు రూపకల్పన చేసి రుచి, శుచి కలిగిన ఆహారాన్ని కేవలం రూ.5కే మూడు పూటలా అందిస్తున్నాం. అన్న క్యాంటీన్లు మంచి కార్పొరేట్ డిజైన్లతో చక్కటి పరిసరాలు, పరిశుభ్రత కలిగి పేదలకు గౌరవాన్ని ఇస్తున్నాయి. సామాజిక భద్రత కార్యక్రమం కింద రూ.5 లక్షల వరకు "చంద్రన్న బీమా" పథకాన్ని ప్రవేశపెట్టి కార్మికులను ఆదుకున్నాం.

రూ. 10 కోట్లతో డ్రైవర్ల సాధికార సంస్థ ఏర్పాటు

ఆటో రిక్షాలపై జీవితకాల పన్నును రద్దు చేస్తూ 6 లక్షల ఆటోడ్రైవర్లకు ఉపశమనం కలిగించాం. ఎన్‌టిఆర్ వైద్యసేవ కింద రూ.5 లక్షల వరకు ఉచిత వైద్య పరీక్షలు, చికిత్సలకు అవకాశం కల్పించాం. ఆటోడ్రైవర్లు, ఇతర వాహన చోదకుల సంక్షేమం నిమిత్తం "డ్రైవర్ల సాధికార సంస్థ"ను ఏర్పాటు చేసి రూ.10 కోట్ల మూలధనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. భవిష్యత్‌లో కూడా అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండదండగా ఉంటుంది. పట్టణ, గ్రామీణ ప్రాంతంలో వున్న అసంఘటిత కార్మికులకు శాశ్వత గృహ వసతి కల్పిస్తున్నాం.

ఉద్యోగుల సంక్షేమం-భవిష్యత్ ప్రణాళిక

- ఉద్యోగ సంఘాల కోరిక మేరకు పే రివిజన్ కమిషన్‌ను నియమించాం. పే రివిజన్ కమిషన్ రిపోర్టు వచ్చే లోపుగా 20% మధ్యంతర భృతి కింద ప్రకటించాం. పీఆర్‌సీ నివేదిక వచ్చిన వెంటనే దానిని అమలు చేస్తాం.
- రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ సీపీఎస్ రద్దు చేయాలని కోరుతున్నారు. ఆ విషయాన్ని సమగ్ర పరిశీలన చేసేందుకు అధికారుల కమిటీని నియమించాం. అధికారుల కమిటీ ఇచ్చిన నివేదిక పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటాం.

శాంతిభద్రతలు

రాష్ట్ర ప్రగతి, దేశవిదేశాల పెట్టుబడులు, పర్యాటకరంగ అభివృద్ధి శాంతిభద్రతలు ఉన్నప్పుడే సాధ్యమవుతుంది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం శాంతిభద్రతల కోసం ప్రత్యేక చర్యలు చేపట్టింది. తెలుగుదేశం అధికారంలోకి రాగానే బెల్టుషాపులు రద్దుచేసి అనధికార మధ్య సరఫరాను నియంత్రణ చేశాం. చారిత్రకంగా ఫ్యాక్షన్ రాజకీయాలు ఉన్న ప్రాంతాల్లో కఠిన చర్యలు తీసుకుని నేరాలను అదుపులో ఉంచడం జరిగింది. రోడ్ సేఫ్టీ కొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం వల్ల మరణాల సంఖ్య, క్షతగాత్రుల సంఖ్య బాగా తగ్గింది.

ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం

ఎర్రచందనం స్మగ్లింగ్‌పై ఉక్కుపాదం మోపడం వల్ల స్మగ్లింగ్ గణనీయంగా తగ్గింది. తాళం వేసిన ఇళ్ల భద్రతకు ప్రత్యేక విధానం తెచ్చాం. 20 వేల సీసీ టీవీ కెమెరాల ద్వారా నేర నియంత్రణ, మోనిటరింగ్ డ్రోన్ల వినియోగం ద్వారా ముందస్తు చర్యలు చేపట్టాం. ఫలితంగా, రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడడంలో ఉత్తమ ఫలితాలు సాధించింది. కార్మికుల సంక్షేమం, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూనే పరిశ్రమల్లో కార్మికుల సమ్మెలు లేకుండా సుహృద్భావ వాతావరణంలో పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణాన్ని రాష్ట్రం కల్పించింది. మహిళల రక్షణ కోసం తీసుకున్న చర్యల ఫలితంగా మహిళల పట్ల నేరాల శాతం కూడా తగ్గింది. షెడ్యూల్డ్ కులాలు, తెగలపై నేరాలు కూడా తగ్గుముఖం పట్టాయి.

శాంతిభద్రతలు - భవిష్యత్ ప్రణాళిక

- శాంతిభద్రతల పరిరక్షణలో రాష్ట్ర ప్రభుత్వం రానున్న రోజుల్లో కూడా కఠినంగా వ్యవహరించి ప్రజల ఆస్తులకు, మాన ప్రాణాలకు సంపూర్ణ భద్రత కల్పించే దిశగా చర్యలు చేపడుతుంది. దానికి తగ్గట్టుగా మొబైల్ టెక్నాలజీ, డేటా అనుబంధం, ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీ తదితర చర్యల ద్వారా నేర నిరోధానికి ముందస్తు చర్యలు తీసుకుంటుంది.
- పోలీసు యంత్రాంగానికి ప్రత్యేక శిక్షణ, ఫోరెన్సిక్ సర్వీసెస్ వినియోగం, ప్రైవేటు రంగంలో ఉన్న సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగించుకోవడం, సమాచార సేకరణ, రియల్‌టైమ్ మోనిటరింగ్ వ్యవస్థల ద్వారా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి రాష్ట్రంలో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పుతాం.
- అవినీతి నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన చట్టాన్ని చేసింది. ఆంధ్రప్రదేశ్ స్పెషల్ కోర్టు చట్టాన్ని తెచ్చి రుజువైన అవినీతి కేసుల్లో పట్టుబడిన వ్యక్తుల ఆస్తులను జప్తు చేసి వేలం ద్వారా ప్రభుత్వ ఖజానాకు జమచేసే నిర్ణయాన్ని తీసుకుంది.
- ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి అక్రమ సాగును నిరోధించేందుకు ఎర్రచందనం స్మగ్లింగ్ అరికట్టేందుకు అటవీశాఖ, పోలీసుశాఖ ఉమ్మడి యాజమాన్యంలో స్పెషల్ టాస్క్‌ఫోర్స్ నియమించి అక్రమ రవాణాను అరికట్టాం.
- వాహన సాంద్రత పెరగడం వల్ల పట్టణాల్లో ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు పట్టణాభివృద్ధి సంస్థలతో కలిసి పోలీసు యంత్రాంగం సులభతర వాహన రవాణా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం.
- 24 గంటలు కష్టపడే పోలీసు, హోంగార్డుల సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది.

జాతీయ విధానం

తెలుగుదేశం పార్టీ ప్రాంతీయ పార్టీ అయినప్పటికీ పార్టీ ఆవిర్భావం నుంచి జాతీయ దృక్పథంతో పనిచేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర అవగాహనతో, ఫెడరల్ వ్యవస్థగా భారత ప్రజాస్వామ్యం బలోపేతం కావాలనేది తెలుగుదేశం పార్టీ లక్ష్యం. గవర్నర్ వ్యవస్థను కేంద్రంలో అధికార పార్టీ దుర్వినియోగం చేయడాన్ని తెలుగుదేశం పార్టీ ఆదినుంచి అడ్డుకుంది. ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని కూలదోసినప్పుడు దేశవ్యాప్తంగా అన్ని పార్టీలను కూడగట్టి సమాఖ్య స్ఫూర్తిని నిలబెట్టింది. మళ్లీ ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని నిలబెట్టేదాకా అప్పట్లో జరిగిన ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమమే భారత సమాఖ్య స్ఫూర్తికి ఊపిరి పోసింది. సర్కారియా కమిషన్ ఏర్పాటులో తెలుగుదేశం పార్టీ కీలక భూమిక పోషించింది. కేంద్రం ఆధిపత్య ధోరణితో రాష్ట్రాలపై పెత్తనం చేయడాన్ని తెలుగుదేశం పార్టీ ఆదినుంచి వ్యతిరేకిస్తుంది. రాజ్యాంగ వ్యవస్థలు, కోర్టులు,వివిధ సంస్థలు స్వతంత్రంగా పనిచేయాలన్నది తెలుగుదేశం పార్టీ విధానం. బిజెపి నేతృత్వంలోని ప్రస్తుత కేంద్రప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరిస్తోంది. స్వతంత్ర సంస్థలైన ఆర్ బిఐ,సిబిఐ,ఈడి, ఎన్నికల సంఘం తదితర సంస్థల వ్యవహారాల్లో జోక్యం చేసుకుని స్వతంత్ర ప్రతిపత్తిని నిర్వీర్యం చేస్తోంది.

సుప్రీంకోర్టు న్యాయమూర్తులు బాహాటంగా ప్రెస్ మీట్ పెట్టడం, సిబిఐ డైరెక్టర్ ను అర్ధరాత్రి ఏకపక్షంగా తొలగించడం, మళ్లీ కోర్టు జోక్యంతో నియమించడం,బిజెపి నేతల అనవసర జోక్యం కారణంగా ఆర్బీఐ గవర్నర్లు రాజీనామాలు చేయడం, తదితర అవాంఛనీయ పరిణామాలు చోటు చేసుకోవడం దురదృష్టకరం.

ఈ విధమైన పెడధోరణులకు నిరసనగానే దేశం మొత్తం ఆందోళనలు ఉధృతం అయ్యాయి. " సేవ్ డెమోక్రసీ-సేవ్ కాన్స్టిట్యూషన్" ఉద్యమం దేశంలో ఉధృతం కావడం బిజెపి పాలకుల నిరంకుశ విధానాల ఫలితమే. 22పార్టీలు ఏకతాటిపైకి వచ్చి కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వ పెత్తందారీ పోకడలను నిరసిస్తున్నాయి. ముఖ్యమంత్రులే రోడ్డెక్కి అర్ధరాత్రి దీక్షలు చేసే దుస్థితి రావడం బిజెపి నేతల సమాఖ్య వ్యతిరేక ధోరణికి నిదర్శనం. ఢిల్లీలో జరిగిన టిడిపి ధర్మపోరాట సదస్సులో, యునైటెడ్ ఇండియా ర్యాలీలలో ప్రజల్లో వ్యతిరేకత బైటపడింది.

ప్రజాస్వామ్య వ్యవస్థలే ప్రమాదంలో పడిన ప్రస్తుత పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా అన్నిరాష్ట్రాల ప్రజలు రాజ్యాంగ పరిరక్షణకు నడుం కట్టాలి. సమాఖ్య స్ఫూర్తిని నిలబెట్టాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉంది. పెత్తందారీ పోకడలకు అడ్డుకట్ట వేయాలని, సమాఖ్య స్ఫూర్తిని నిలబెట్టాలని, పతనమైన వ్యవస్థలను మళ్ళీ పునరుద్ధరించడంలో తెలుగుదేశం పార్టీ క్రియాశీలకంగా వ్యవహరిస్తుంది. దేశానికే మార్గదర్శకంగా తెలుగుదేశం ఉంటుంది.

"సేవ్ డెమోక్రసీ-సేవ్ కాన్స్టిట్యూషన్" ఉద్యమం దేశంలో ఉధృతం కావడం బిజెపి పాలకుల నిరంకుశ విధానాల ఫలితమే. 22పార్టీలు ఏకతాటిపైకి వచ్చి కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వ పెత్తందారీ పోకడలను నిరసిస్తున్నాయి. ముఖ్యమంత్రులే రోడ్డెక్కి అర్ధరాత్రి దీక్షలు చేసే దుస్థితి రావడం బిజెపి నేతల సమాఖ్య వ్యతిరేక ధోరణికి నిదర్శనం.

/TDP.Official /NCBN

తెలుగుదేశం పిలుస్తోంది రా! కదలిరా!!